# మహి న్యూస్

www.mahinewsindia.com

MAHI NEWS

Epaper: https://epaper.mahinewsindia.com

తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

మహి న్యూస్

ఆంధ్రప్రదేశ్‌లో వెలువడుతున్న మహి న్యూస్ తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ, మండలాల విలేకరులు కావలెను. తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికి, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

-: సంప్రదించండి :-

9059585898



ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. | సంపుటి : 02 | సంచిక : 195 | ఎడిటర్ : నీలి రామసుబ్బయ్య, | పేజీలు : 8 | వెల రూ. 2 | గురువారం -15 - అక్టోబర్ - 2026

Published From :YSR Kadapa circulated by Kurnool I Anatapuram I Chittoor I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad & Telangana


## ‘ఓట్ చోరీ’పై పోరు: ఇండియా కూటమి నేతలకు రాహుల్ గాంధీ టీ విందు

- ‘డెమోక్రసీ మార్చ్’, సుప్రీం పిటిషన్ తర్వాత కీలక సమావేశం
- ‘ఓట్ల దొంగతనం’పై ఉమ్మడి పోరాటానికి వ్యూహరచన
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా ప్రధాన డిమాండ్
- ఎన్నికల జాబితాలో అవకతవకలపై నిరసన ఉద్ధృతం



కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ‘ఇండియా’ కూటమి పోరాటాన్ని మరోస్థాయికి తీసుకెళ్తున్నారు. సోమవారం ‘డెమోక్రసీ మార్చ్’ పేరిట భారీ ప్రదర్శన, సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విపక్షాలు, మిగతా 2లో

## సమష్టి ప్రగతి కోసమే భారత్ కృషి

- దేశంలో తొలిసారిగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక ‘బ్లూమ్ బెర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్’ సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు.
- ప్రపంచ శ్రేయస్సు, సమష్టి ప్రగతి కోసమే భారత్ కృషి చేస్తోందని చెప్పారు



దేశంలో తొలిసారిగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక ‘బ్లూమ్ బెర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్’ సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ శ్రేయస్సు, సమష్టి ప్రగతి కోసమే భారత్ కృషి చేస్తోందని చెప్పారు. ఈ వేదికను ఏర్పాటు చేయడంపై నిర్వాహకులను అభినందిస్తూ.. మిగతా 2లో

## వైఎస్ జగన్‌తో పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్ల భేటీ

### వైఎస్ జగన్‌ను కలిసిన కడప అమీన్ పీర్ దర్గా ప్రతినిధులు

- వైఎస్సార్‌సీపీ రీజనల్ కో-ఆర్డినేటర్లతో వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశమయ్యారు.
- జిల్లాల వారీగా వైఎస్ జగన్.. ముఖాముఖి నిర్వహిస్తున్నారు.
- తాడేపల్లిలోని వైఎస్ జగన్ నివాసంలో కడప అమీన్ పీర్ దర్గా ప్రతినిధులు కలిసి ఉర్సు ఉత్సవాలకు ఆహ్వానం అందించారు.



వైఎస్సార్‌సీపీ రీజనల్ కో-ఆర్డినేటర్లతో వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశమయ్యారు. జిల్లాల వారీగా వైఎస్ జగన్.. ముఖాముఖి నిర్వహిస్తున్నారు. మిగతా 2లో

## ఏజెన్సీ కానిస్టేబుల్ పోస్టుల్లో 75 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి



ఫారెస్ట్ గ్రౌండ్‌లోనే ఇల్లందు దసరా వేడుకలు

గత నోటిఫికేషన్లలో అమలు చేసి..

ఇప్పుడు ఎందుకు ఇవ్వరు?

తెలంగాణలోని ఏజెన్సీ ప్రాంతాల్లో కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీలో ఎస్టీలకు 75 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు.

తెలంగాణలోని ఏజెన్సీ ప్రాంతాల్లో కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీలో ఎస్టీలకు 75 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. మిగతా 2లో

## ఆత్మకూరు బైపాస్ రోడ్డుకు వాయుపుత్ర మార్గ్‌గా నామకరణం

### గ్రామీణాభివృద్ధికి రహదారుల బలోపేతం కీలకం

- ఆత్మకూరులో రూ. 8.91 కోట్లతో నాలుగు లేన్స్ రహదారి అభివృద్ధి
- వీర్లగుడిపాడు వంతెన నిర్మాణానికి చర్యలు వేగవంతం
- రహదారికి వాయుపుత్ర మార్గ్ గా నామకరణం
- నెల్లూరు జిల్లాలోని ఆత్మకూరు బైపాస్ రోడ్డుకు వాయుపుత్ర మార్గ్‌గా నామకరణం చేశామని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.



నెల్లూరు జిల్లాలోని ఆత్మకూరు బైపాస్ రోడ్డుకు వాయుపుత్ర మార్గ్‌గా నామకరణం చేశామని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఆత్మకూరులో నూతన బైపాస్ రోడ్డును వర్చువల్‌గా పవన్ కల్యాణ్ ప్రారంభించారు. ఈ కార్య

## బీసీల రక్షణ కోసం త్వరలో కొత్త చట్టం



- బీసీలకు రక్షణ కల్పించేందుకు త్వరలో బీసీ రక్షణ చట్టం తీసుకొస్తున్నట్లు భూగర్భ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.
- బీసీల రాజకీయ, ఆర్థిక, విద్య సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

బీసీలకు రక్షణ కల్పించేందుకు త్వరలో బీసీ రక్షణ చట్టం తీసుకొస్తున్నట్లు భూగర్భ గనులు, మిగతా 2లో

## చంద్రబాబుతో సమావేశం.. తమిళనాడుకు నీటి విడుదలపై విజయ్ కీలక విజ్ఞప్తి

- వికాస్ మర్మత్‌పై క్రిమినల్ కేసు.. నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను ఆదేశించిన ఏపీ సీఎం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో తమిళనాడు సీఎం విజయ్ భేటీ అయ్యారు.
- విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న తర్వాత ఆయన నేరుగా సీఎం చంద్రబాబును కలిశారు.
- తెలుగు గంగ నీటి విడుదల అంశంపై చర్చించారు.
- ఈ సంవత్సరం చెన్నైకి 4.08 టీఎంసీల నీరు ఏపీ అందించింది.
- ప్రస్తుత పరిస్థితుల్లో మరింత నీటిని విడుదల చేయాలని చంద్రబాబును కోరారు.
- విజయ్ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన చంద్రబాబు.. నీటి లభ్యత ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.
- ఈ సమావేశంలో కేవలం తాగునీటి అంశమే కాకుండా, ఇరు రాష్ట్రాలకు ఎంతో ప్రయోజనకరంగా మారే ‘గోదావరి-కావేరి నదుల అనుసంధానం’ ప్రాజెక్ట్ గురించి కూడా చర్చకు రావడం ఈ భేటీకి అత్యంత ప్రాధాన్యతను సంతరించిపెట్టింది

### కనకదుర్గమ్మను దర్శించుకున్న తమిళనాడు సీఎం విజయ్



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో తమిళనాడు సీఎం విజయ్ భేటీ అయ్యారు. విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న తర్వాత ఆయన నేరుగా సీఎం చంద్రబాబును కలిశారు. తెలుగు గంగ నీటి విడుదల అంశంపై చర్చించారు. ఈ సంవత్సరం చెన్నైకి మిగతా 2లో

## చంద్రబాబు అండతోనే అధికారుల బరితెగింపు




- తాజాగా ‘కుడా’ పీడీ వ్యవహారమే ఒక ఉదాహరణ
- తాగి తందనాలాడుతూ పోలీసులపైనే దాడులా!
- బెంగళూరులో ఐఏఎస్ వికాస్ మర్మత్ అనైతిక ప్రవర్తన
- ఆయన్ను కాపాడేందుకు చంద్రబాబు ప్రయత్నం

తాడేపల్లి: చంద్రబాబునాయుడి అండదండలు ఉన్నాయన్న ధీమాతోనే రాష్ట్రంలో టీడీపీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో పాటు కేంద్ర సర్వీసుల అధికారులు సైతం అవినీతి, అరాచకాలకు పాల్పడుతూ పక్క రాష్ట్రాల్లో కూడా బరి తెగిస్తున్నారని వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఫైర్ అయ్యారు. సాక్షాత్తు సీఎం చంద్రబాబు ప్రాతినిధ్యం మిగతా 2లో

## ఢిల్లీలో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతా?




- మార్కెట్లను దెబ్బతీశారు.. ప్రజల జీవనం అస్తవ్యస్తం చేశారు
- ప్రజాస్వామ్య హక్కులపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందన్న కిషన్ రెడ్డి
- ఢిల్లీలో కాంగ్రెస్ నిరసనలను అడ్డుకోవడం లేదన్న కేంద్ర మంత్రి
- తెలంగాణలో బీజేపీ నేతలను గృహ నిర్బంధం చేస్తున్నారని ఆరోపణ

ప్రజాస్వామ్య హక్కుల విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ఢిల్లీలో కాంగ్రెస్ నేతలు స్వేచ్ఛగా నిరసనలు చేస్తుంటే అనుమతిస్తున్నామని, కానీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో మాత్రం బీజేపీ నేతల నిరసనలను ఉక్కుపాదంతో అణచివేస్తున్నారని ఆయన ఆరోపించారు. మిగతా 2లో

## త్వరలో సింగరేణి కార్మికులకు సొంతిల్లు

- సింగరేణి కార్మికులకు భట్టి విక్రమార్క గుడ్‌న్యూస్
- ‘నెహ్రూ కాలనీల’ పేరుతో క్వార్టర్ల నిర్మాణం
- సింగరేణిలో పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.
- సింగరేణి కార్మికుల సమస్యలు సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్నాయని కొన్ని అంశాలపై స్పష్టమైన నిర్ణయాలు తీసుకున్నామన్నారు.
- పెండింగ్‌లో ఉన్న 300 కారుణ్య నియామకాలు 15 రోజుల్లో పూర్తి చేస్తామని అలాగే అలియాస్ పేర్ల అంశానికి సంబంధించి 15 రోజుల్లో శాశ్వత పరిష్కారం చూపబోతున్నామని తెలిపారు.
- కార్మికుల సొంతింటి కలను సాకారం చేసేందుకు ‘నెహ్రూ కాలనీల’ పేరుతో క్వార్టర్ల నిర్మాణం, ఏరియా ఆసుపత్రులను కార్పొరేట్ స్థాయికి మించి ఆధునీకరించి అత్యుత్తమ వైద్య సదుపాయాల కల్పనకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని భట్టి తెలిపారు.



సింగరేణిలో పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్నాయని కొన్ని అంశాలపై స్పష్టమైన నిర్ణయాలు తీసుకున్నామన్నారు. పెండింగ్‌లో ఉన్న 300 కారుణ్య నియామకాలు 15 రోజుల్లో పూర్తి చేస్తామని అలాగే అలియాస్ పేర్ల అంశానికి సంబంధించి 15 రోజుల్లో శాశ్వత పరిష్కారం చూపబోతున్నామని తెలిపారు. ఇవాళ మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ప్రజాభవన్ లో మీడియాతో ఆయన మాట్లడారు. ఇక నుంచి సింగరేణి కార్మికులకు మెడికల్ ఇన్ వాలిడేషన్ ఆయా ఏరియా ఆసుపత్రిలోనే మిగతా 2లో

## మరోసారి చెపుతున్నా.. అధికారం జెన్-జీది, నాది బాల్ థాకరే పాత్ర



- కొత్త పార్టీ ఏర్పాటుపై స్పష్టత ఇచ్చిన విజయసాయిరెడ్డి
- దసరా నాటికి పేరు, జెండా, ఎజెండా సిద్ధమవుతాయని ప్రకటన
- రెండు కుటుంబ పార్టీలపై తిరుగుబాటే తన లక్ష్యమన్న విజయసాయి
- గత ఎన్నికల తర్వాత వైసీపీకి దూరమైన విజయసాయి

రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి తన రాజకీయ భవిష్యత్‌పై మరో ప్రకటన చేశారు. ఆయన త్వరలోనే పార్టీ పెట్టబోతుండడం తెలిసిందే. అందుకు తగిన సన్నాహాలు జోరుగా సాగుతున్నాయని వెల్లడించారు. రాజకీయాల్లో తనది బాల్ థాకరే (శివసేన వ్యవస్థాపకుడు) వంటి పాత్రేనని, అధికారం యువతరానిదే (జెన్-జీ) అని తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు. “పార్టీ పేరు, జెండా, ఎజెండా ఈ పవిత్ర దసరా మిగతా 2లో

# 'ఓట్ చోరీ'పై పోరు: ఇండియా కూటమి నేతలకు రాహుల్ గాంధీ టీ విందు

మంగళవారం కీలక సమావేశం నిర్వహిస్తున్నాయి. రాహుల్ గాంధీ తన నివాసంలో ఇండియా కూటమి ఎంపీలు, పౌర సమాజ సభ్యులు, విద్యార్థి సంఘాల నేతలకు టీ విందు ఏర్పాటు చేశారు.మంగళవారం సాయంత్రం 4 గంటలకు న్యూఢిల్లీలోని 5, సునేహ్రీ బాగ్ రోడ్‌లోని తన నివాసానికి రావాల్సిందిగా రాహుల్ గాంధీ స్వయంగా నేతలను ఆహ్వానించారు. ఇండియా కూటమి నేతల సంయుక్త ప్రెస్ కాన్ఫరెన్స్ ముగిసిన తర్వాత ఈ టీ విందు సమావేశం జరగనుంది. 'ఓట్ల దొంగతనం' (ఓట్ చోరీ) ఆరోపణలపై ఉమ్మడి నిరసన వ్యూహాన్ని ఖరారు చేయడం, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేయడం వంటి అంశాలపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించనున్నట్లు సమాచారం.అంతకుముందు సోమవారం, ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్‌లో ఇండియా కూటమి ఆధ్వర్యంలో 'మార్చ్ ఫర్ డెమోక్రసీ' జరిగింది. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, మమతా బెనర్జీ, అఖిలేష్ యాదవ్, తేజస్వి యాదవ్, డి.రాజా, సుప్రియా సూలే వంటి అగ్రనేతలు హాజరైన ఈ ర్యాలీని పోలీసులు భగవాన్ దాస్ రోడ్ వద్ద బారికేడ్లతో అడ్డుకున్నారు. అనంతరం నేతలు సుప్రీంకోర్టుకు వెళ్లి, ఎన్నికల కమిషన్, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌తో పాటు ఇద్దరు కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషీలపై పిటిషన్ దాఖలు చేశారు.అయితే, ఈ అంశం సబ్ జుడీస్ (కోర్టు విచారణలో వుండడం) కావడంతో నేతలతో సమావేశమయ్యేందుకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నిరాకరించారు. ఈ నేపథ్యంలో, ఎస్ఐఆర్‌లో జరిగిన అవకతవకలపై తమ పోరాటాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని, దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని విపక్ష కూటమి భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ టీ సమావేశం భవిష్యత్ కార్యాచరణకు దిశానిర్దేశం చేయనుంది.

# సమష్టి ప్రగతి కోసమే భారత్ కృషి

సదస్సు నిర్వహణకు సరైన సమయం, సరైన స్థలాన్ని ఎంచుకున్నారని అని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన ప్రజాస్వామ్య వ్యవస్థగా ఉన్న భారతదేశాన్ని ఈ సందర్భంగా ఆయన 'మదర్ ఆఫ్ డెమోక్రసీ' అని అభివర్ణించారు.సాంకేతిక పరిజ్ఞానం, డేటా, నూతన ఆవిష్కరణలు కేవలం కొద్దిమంది వర్గాలకే పరిమితం కాకూడదని ప్రధాని స్పష్టం చేశారు. డిజిటల్ విప్లవం లక్షలాది మంది సామాన్యులకు కొత్త అవకాశాలను కల్పించాలని ఆకాంక్షించారు. 'సాంకేతికత కేవలం సౌకర్యం కాదు.. ఇక్కడి నుంచే ఎనర్జీ సాధికారత అనే నూతన ఆలోచన పుట్టింది. విద్యుత్తును అందరికీ అందుబాటులోకి తేవడమే కాకుండా దాన్ని ప్రజలు ఎలా సమర్థవంతంగా ఉపయోగించుకుంటున్నారనేది ఇక్కడ అత్యంత ముఖ్యం' అని వివరించారు.దేశంలో లభిస్తున్న చవకైన మొబైల్ డేటా కారణంగా చిన్న నగరాలు, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కూడా డిజిటల్ లెర్నింగ్ సులభంగా అందుబాటులోకి వచ్చిందని మోదీ తెలిపారు. డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా సామాన్యుడికి విద్య, వైద్యం, సంక్షేమ ఫలాలు చేరుతున్నాయని స్పష్టం చేశారు.ప్రభుత్వాల పాత్రపై మోదీ స్పందిస్తూ..'ప్రభుత్వానికి అధికారం ఉన్నప్పటికీ పౌరులను వ్యవస్థపై ఆధారపడేలా చేయడం దాని ఉద్దేశం కాకూడదు. ప్రజలను స్వయం సమర్థులుగా, శక్తివంతంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రాథమిక లక్ష్యం' అని పేర్కొన్నారు. గత దశాబ్ద కాలంలో సాధించిన ఆర్థిక ప్రోత్సాహకాల వల్ల ఏకంగా 25 కోట్ల (250 మిలియన్ల) మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని గణాంకాలతో వివరించారు.భారత్ చేపడుతున్న ఆర్థిక, పాలనా సంస్కరణలు వేగంగా ముందుకుసాగుతున్నాయని.. 'భారత సంస్కరణల ఎక్స్‌ప్రెస్ శరవేగంగా దూసుకెళ్తోంది. ఈ సంస్కరణలు ఏదో ఒత్తిడి వల్లనో, బలవంతం వల్లనో చేపట్టినవి కావు.. ఇవి అపార నమ్మకంతో సాగుతున్నాయి' అని తెలిపారు. 'మేము ఎవరి పురోగతినో అడ్డుకొని లేదా ఇతరుల ఖర్చుపై ఎదగడం లేదు; ప్రపంచ శ్రేయస్సు, సమష్టి ప్రగతి కోసమే భారత్ కృషి చేస్తోంది' అని స్పష్టం చేశారు.

# ఢిల్లీలో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతా?

తెలంగాణలో రైతుల సమస్యలు, పోలీసు నియామకాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వంటి ప్రజా సమస్యలపై నిరసన తెలిపేందుకు ప్రయత్నిస్తే, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుతో సహా పలువురు నేతలను గృహ నిర్బంధం చేస్తున్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పర్యటిస్తూ ప్రధాని మోదీని, ఎన్నికల సంఘాన్ని, న్యాయవ్యవస్థను, సైన్యాన్ని విమర్శిస్తున్నా ఆయన హక్కులను కేంద్ర ప్రభుత్వం ఎన్నడూ అడ్డుకోలేదని స్పష్టం చేశారు.ఢిల్లీలో కాంగ్రెస్ నేతలకు ఉన్న ప్రజాస్వామ్య హక్కులు... తెలంగాణలోని బీజేపీ నేతలకు ఎందుకు ఉండవు? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. చేతిలో రాజ్యాంగం పట్టుకుంటే సరిపోదని, అధికారంలో ఉన్నప్పుడు దానిని ఆచరించాలని హితవు పలికారు. 1975లో ఎమర్జెన్సీ విధించి ప్రతిపక్ష నేతలను జైళ్లలో పెట్టిన చరిత్ర కాంగ్రెస్‌దని ఆయన గుర్తుచేశారు. దేశంలో అరాచకం సృష్టించేందుకు, రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కులను రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీతో పాటు కమ్యూనిస్టులు, ఇతర ప్రతిపక్ష పార్టీలు దుర్వినియోగం చేస్తున్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత వారం రోజులుగా ఢిల్లీలో నిరసనల పేరిట వీరంతా కలిసి చేస్తున్న డ్రామాలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. ప్రజాస్వామ్యం పేరుతో పరమ అసహ్యంగా వ్యవహరిస్తూ, దేశ ప్రతిష్టను మంటగలిపే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా, అజిత్ దోబల్, ఆర్ఎస్ఎస్ చీఫ్‌లను టార్గెట్ చేస్తూ ప్రతిపక్షాలు బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నాయని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ సర్కార్‌ను కూలదోయడమే తమ లక్ష్యమని చెప్పడంలో తప్పు లేదేని, కానీ దానికోసం నైతిక విలువలను వదిలిపెట్టి రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేసేలా వ్యవహరించడం దారుణమని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్, కమ్యూనిస్టుల నేతృత్వంలోని ఈ ప్రతిపక్షాలు తమకు అనుకూలంగా తీర్పులు రాలేదనే ఉద్దేశంతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కూడా గద్దెదిగాలని అనడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని దుయ్యబట్టారు.ఈ సందర్భంగా కమ్యూనిస్టుల పాత్రను ఎత్తిచూపుతూ.. దేశంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు చేస్తున్న ఇలాంటి ధర్నాల వల్ల ఢిల్లీ మార్కెట్ పూర్తిగా దెబ్బతిన్నదని కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. దసరా, దీపావళి, నవరాత్రుల సీజన్ సమయంలో చిన్న చిన్న దుకాణదారులు పండుగ వస్తువులు కొనుగోలు చేయలేని దుస్థితి నెలకొందని వాపోయారు. ఉద్దేశపూర్వకంగా, కుట్రపూరితంగా ఢిల్లీ ప్రజల రోజువారీ జీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నారని, విదేశీ శక్తులతో కలిసి దేశ ఆర్థిక వ్యవస్థను, శాంతిభద్రతలను భగ్నం చేసే ప్రయత్నం చేస్తున్నారనీ ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు.

## మరోసారి చెపుతున్నా.. అధికారం జెన్-జీది, నాది బాల్ థాకరే పాత్ర

పర్వదినాల్లో సిద్ధం అవుతున్నాయి" అని వెల్లడించారు. తాను పార్టీ పెట్టవద్దని కోరుకునే వారు చేస్తున్న చౌకబారు ప్రచారాలకు విలువివ్వాల్సిన అవసరం లేదని కొట్టిపారేశారు. రాష్ట్రంలోని రెండు కుటుంబ పార్టీలపై తిరుగుబాటుగానే తన పార్టీ ఆవిర్భవిస్తుందని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గంలో మెరికల్లాంటి కొత్త నాయకత్వాన్ని తయారు చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. "మరోసారి చెపుతున్నా... అధికారం జెన్-జీది, నాది బాల్ థాకరే పాత్ర" అని తన పోస్టులో వివరించారు.గత సార్వత్రిక ఎన్నికల అనంతరం చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో విజయసాయిరెడ్డి వైసీపీకి దూరమైన విషయం తెలిసిందే. ఆ తర్వాత పార్టీకి రాజీనామా చేసి, కొంతకాలం వ్యవసాయంపై దృష్టి సారించారు. ఆయన వేరే పార్టీలో చేరతారంటూ ప్రచారం జరిగినా, వాటన్నింటినీ తోసిపుచ్చుతూ సొంతంగా పార్టీ పెట్టడానికే మొగ్గు చూపారు. తాజా పోస్టుతో విజయసాయిరెడ్డి ఏపీ రాజకీయాల్లో తన తదుపరి అడుగులను ఖరారు చేసినట్టయింది

# బీసీల రక్షణ కోసం త్వరలో కొత్త చట్టం

ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. బీసీల రాజకీయ, ఆర్థిక, విద్య సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. మంగళవారం రాజధాని అమరావతిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఆనాడు అన్న ఎన్టీఆర్ బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే.. వాటిని నేడు సీఎం చంద్రబాబు నాయుడు 34 శాతానికి పెంచారని వివరించారు.కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీలకు 40 శాతానికిపైగా రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తుందని వివరించారు. వైసీపీ పాలనలో బీసీ రిజర్వేషన్లు 34 శాతం నుంచి 24 శాతానికి కుదించారని మండిపడ్డారు. దీంతో 16,800 మంది బీసీలు రాజ్యాంగబద్ధమైన పదవులకు దూరం అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి సర్వే నిర్వహించిందని చెప్పారు.స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోతే రూ.12,500 కోట్ల ఆర్థిక సంఘం నిధులు కోల్పోయే ప్రమాదం ఉందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కల్లు గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో 10 శాతం కేటాయింపులు చేసినట్లు గుర్తు చేశారు. చేనేత కార్మికులకు నేతన్నల సేవలో.. పథకం ద్వారా ఏటా రూ.25 వేల సాయంతోపాటు వారి మగ్గాలకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు.మత్స్యకారుల హక్కుల పరిరక్షణకు జీవో నంబర్ 217 రద్దు చేశామని తెలిపారు. వారి సంక్షేమం కోసం మత్స్యకారుల సేవలో పథకాన్ని అందిస్తున్నామని వివరించారు. గత వైసీపీ పాలనలో బీసీ నాయకత్వాన్ని అణచివేసే ప్రయత్నాలు జరిగాయని మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు.

# చంద్రబాబు అండతోనే అధికారుల బరితెగింపు

వహిస్తున్న 'కుప్పం ప్రాంత అభివృద్ధి సంస్థ' (కుడా) ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ)గా పని చేస్తున్న ఐఏఎస్ అధికారి వికాస్ మర్మత్ బెంగళూరులోని పబ్‌లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ, విచారణకు వచ్చిన పోలీసులు, కస్టమర్లపై దాడికి దిగడమే ఈ ప్రభుత్వ అరాచక పాలనకు ప్రత్యక్ష నిదర్శనమని ఆయన మండిపడ్డారు. తన దోపిడీ కోసం అధికారులను, కార్యకర్తలను విచ్చలవిడిగా వదిలేసిన చంద్రబాబు.. చివరకు అలాంటి సంఘవిద్రోహ ప్రవర్తన కలిగిన అధికారులను కాపాడేందుకు స్వయంగా రంగంలోకి దిగడం దుర్మార్గమని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన భూమన కరుణాకర్‌రెడ్డి ధ్వజమెత్తారు.రాష్ట్రంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలనే కాకుండా ఐఏఎస్ లాంటి ఉన్నత స్థాయి అధికారులను కూడా రౌడీల్లా తయారు చేసిన ఘనత ముమ్మాటికీ చంద్రబాబునాయుడిదే. ఆదర్శప్రాయంగా నిలవాల్సిన కేంద్ర సర్వీసు అధికారులు ఇంత బజారు స్థాయికి దిగజారి గూండాల కంటే హీనంగా ప్రవర్తించడం చంద్రబాబు పాలనలోనే చూస్తున్నాం. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో పనిచేసే ఒక అధికారి పక్క రాష్ట్రానికి వెళ్లి పబ్‌లో దాడికి దిగడం ఈ ప్రభుత్వ విచ్చలవిడితనానికి అద్దం పడుతోంది.బెంగళూరులోని కావౌర్ బార్ అండ్ రెస్టారెంట్ పబ్‌లో మద్యం సేవించి తందనాలాడుతూ, విచారణకు వచ్చిన పోలీసులపై ఐఏఎస్ అధికారి వికాస్ మర్మత్ అత్యంత దురుసుగా ప్రవర్తించడమే కాకుండా చేయి చేసుకోవడం, అసభ్య పదజాలంతో దూషించడం సిగ్గుచేటు. పబ్‌లోని కస్టమర్లపై కూడా దాడికి పాల్పడ్డారు. మన వెనుక చక్రం తిప్పుతున్న చంద్రబాబు ఉన్నాడు.

# త్వరలో సింగరేణి కార్మికులకు సొంతిల్లు

జరుగుతుందన్నారు.కార్మికుల సొంతింటి కలను సాకారం చేసేందుకు 'నెహ్రూ కాలనీల' పేరుతో క్వార్టర్ల నిర్మాణం, ఏరియా ఆసుపత్రులను కార్పొరేట్ స్థాయికి మించి ఆధునీకరించి అత్యుత్తమ వైద్య సదుపాయాల కల్పనకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని భట్టి తెలిపారు. సింగరేణి కార్మికుల సంక్షేమమే మా ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. సింగరేణి కార్మికులకు లాభాల్లో దసరా బోనస్ 34 శాతం ప్రకటించిన డిప్యూటీ సీఎం.. సింగరేణికి రూ.1,754 కోట్ల మేర లాభాలు వచ్చాయని, ఒక్కో ఉద్యోగికి రూ. 1,53,912 వస్తుందన్నారు. సింగరేణి శాశ్వత కార్మికులుగా 38 వేల మంది ఉన్నారని మరో 30 వేల మంది కాంట్రాక్ట్ వర్కర్లు ఉన్నాన్నారని చెప్పారు. కాంట్రాక్ట్ ఎంప్లాయిస్?కురూ. 5,500 బోనస్ ఇస్తామన్నారు.సింగరేణి కార్మికులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుడ్ న్యూస్ చెప్పారు. సింగరేణిలో కారుణ్య నియామకాలు, కార్మికులకు ఇళ్ల స్థలాలకు సంబంధించి కీలక ప్రకటనలు చేశారు. ఈరోజు(మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. సింగరేణిలో 38,738 మంది పర్మనెంట్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు 29,715 మంది పని చేస్తున్నారని తెలిపారు. వారి సంక్షేమం కోసం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. సింగరేణిలో కారుణ్య నియామకాలను 15 రోజుల్లో పూర్తి చేస్తామని ప్రకటించారు. మారుపేర్ల అంశానికి సంబంధించి 15 రోజుల్లో శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. మెడికల్ ఇన్వాలిడేషన్ కోసం కార్మికులు కొత్తగూడెం వెళ్లాల్సి వస్తోందని.. ఇకపై సింగరేణిలో ఏరియా ఆస్పత్రుల్లోనే మెడికల్ ఇన్వాలిడేషన్ పరీక్షలు చేసే సౌకర్యాన్ని కల్పించనున్నట్లు తెలిపారు.కరోనా సమయంలో విధులకు హాజరుకాకుండా డిస్మిస్ అయిన వారిని విధుల్లోకి తీసుకోవాలని నిర్ణయించామని డిప్యూటీ సీఎం వెల్లడించారు. వన్ టైమ్ ఆప్షన్ కింద వారికి అవకాశం ఇస్తున్నట్లు చెప్పారు. సింగరేణికి చెందిన 1250 ఎకరాల్లో జీవో 76 ప్రకారం అర్హులకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇస్తామన్నారు. ఇప్పటికే ఆక్రమణలో ఉన్న వారిలో అర్హులకు పట్టాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. హౌసింగ్ కాలనీ నిర్మించి కార్మికులకు అందిస్తామని.. కార్మికుల సొంత ఇంటి కలను నిజం చేస్తామని చెప్పారు. నెహ్రూ హౌసింగ్ కాలనీ పేరిట ఇళ్ల నిర్మాణం చేపడతామన్నారు.ఏరియా హాస్పిటల్స్‌ను కార్పొరేట్ హాస్పిటల్స్‌కు దీటుగా అభివృద్ధి చేస్తామని భట్టి స్పష్టం చేశారు. సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్లు పనిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. సింగరేణి ప్రాంతాల్లో ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు.సింగరేణి కార్మికుల ప్రయోజనాల కోసం మానవీయ కోణంలో తాము నిర్ణయం తీసుకున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. సింగరేణి కార్మికులను బీఆర్ఎస్ దోపిడీ చేసిందని ధ్వజమెత్తారు. సింగరేణి ఎన్నికలు వస్తేనే బీఆర్ఎస్‌కు కార్మికులు గుర్తుకువస్తారా అని ప్రశి?్నంచారు. మారు పేర్ల విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు నిర్ణయం తీసుకోలేదని నిలదీశారు. కాంట్రాక్టు కార్మికుల ప్రయోజనాల గురించి బీఆర్ఎస్ ఏనాడు ఆలోచించలేదని విమర్శించారు. 3389 పోస్టులు సింగరేణిలో భర్తీ చేశామని.. 4237 కారుణ్య నియామకాలు చేపట్టామని తెలిపారు. కోటి రూపాయల బీమా కల్పించి కార్మికులకు అండగా నిలబడ్డామని ఉద్ఘాటించారు. మరోసారి కార్మికులను మోసం చేసేందుకు బీఆర్ఎస్ కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. అధికారంలో ఉన్నప్పుడు కార్మికుల సమస్యలను గులాబీ పార్టీ ఎందుకు పరిష్కరించలేదని మంత్రి శ్రీధర్ బాబు ప్రశ్నించారు.ఇప్పుడు ఉన్న జనాభా ఎంత అని ప్రశ్నించారు. జనాభా పెరుగుతుంటే ఓట్లు ఎలా తగ్గుతున్నాయి..? అని నిలదీశారు. ఈ విషయంలో ఎవరు సమాధానం చెబుతారని అడిగారు. రాష్ట్రపతి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎవరు కూడా మోదీకి ఈ విషయం గురించి ఎందుకు చెప్పట్లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. బీజేపీ రెండు వర్గాలను తయారు చేస్తోందని.. అనుకూలం ఉన్న వారికి ఓట్లు, ఇతరులను ఓట్లులేని వారిగా తయారు చేస్తోందని ధ్వజమెత్తారు. దేశంలోని పౌరులను మోదీ సర్కార్ రెండు రకాలుగా విడగొడుతోందని మండిపడ్డారు. ఓటు హక్కు కోల్పోతే ప్రభుత్వ సంక్షేమ పథకాలు పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు.దేశంలో శాశ్వత విభజనను బీజేపీ తీసుకొస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి దుయ్యబట్టారు. సీఈసీపై మరో స్వతంత్ర పోరాటం జరుగుతోందని వెల్లడించారు. జ్ఞానేశ్ గో బ్యాక్ పేరుతో తమ ఆందోళన కొనసాగుతోందని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సర్ వ్యతిరేక పోరాటం, మరో స్వతంత్ర పోరాటమేనని.. సైమన్ గో బ్యాక్ పోరాటం లాగే తాము పోరాటం చేస్తామని అన్నారు. ఇన్నాళ్లు సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలను ఉపయోగించి ప్రత్యర్థులను అణిచివేశారని మండిపడ్డారు.

# చంద్రబాబుతో సమావేశం.. తమిళనాడుకు నీటి విడుదలపై విజయ్ కీలక విజ్ఞప్తి

4.08 టీఎంసీల నీరు ఏపీ అందించింది. ప్రస్తుత పరిస్థితుల్లో మరింత నీటిని విడుదల చేయాలని చంద్రబాబును కోరారు. విజయ్ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన చంద్రబాబు.. నీటి లభ్యత ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో కేవలం తాగునీటి అంశమే కాకుండా, ఇరు రాష్ట్రాలకు ఎంతో ప్రయోజనకరంగా మారే 'గోదావరి-కావేరి నదుల అనుసంధానం' ప్రాజెక్ట్ గురించి కూడా చర్చకు రావడం ఈ భేటీకి అత్యంత ప్రాధాన్యతను సంతరించిపెట్టింది. నదుల అనుసంధానం ద్వారా భవిష్యత్తులో ఏర్పడే నీటి ఎద్దడిని నివారించవచ్చని, ఇరు రాష్ట్రాల రైతులకు ఇది ఎంతో మేలు చేస్తుందని నేతలు అభిప్రాయపడ్డారు.బెంగుళూరు పోలీసులతో ఏపీ కేడర్ ఐఏఎస్ వికాస్ మర్మత్ ఘర్షణ వ్యవహారంపై విచారణ జరిపి నివేదిక అందజేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్‌ను సీఎం చంద్రబాబు ఆదేశించారు. మంగళవారం వికాస్ మర్మత్ ఘర్షణ వ్యవహారం సీఎం చంద్రబాబు దృష్టికి వెళ్లింది. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై విచారణ జరిపి నివేదిక అందజేయాలని సీఎస్‌కు సీఎం స్పష్టం చేశారు. 2019 ఐఏఎస్ బ్యాచ్ ఏపీ కేడర్ అధికారి వికాస్ మర్మత్. ప్రస్తుతం సీఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కాడా) ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా ఆయన విధులు నిర్వహిస్తున్నారు.

ఇంద్రకీలాద్రిపై వెలసిన విజయవాడ కనకదుర్గమ్మను తమిళనాడు సీఎం జోసెఫ్ విజయ్ దర్శించుకున్నారు. ఈరోజు(మంగళవారం) దుర్గమ్మ సన్నిధికి చేరుకున్న విజయ్‌కు దుర్గగుడి అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆపై శరన్నవరాత్రి ఉత్సవాల్లో మూడో రోజు అన్నపూర్ణా దేవి అలంకరణలో ఉన్న దుర్గమ్మను తమిళనాడు సీఎం దర్శించుకున్నారు. అనంతరం విజయ్‌కు వేదపండితులు వేదాశీర్వచనం అందించారు. ఆపై దుర్గమ్మ ప్రసాదంతోపాటు అమ్మవారి చిత్రపటాన్ని సీఎం విజయ్‌కు ఆలయ అధికారులు అందజేశారు.కాసేపటి క్రితమే చెన్నై నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న విజయ్‌కు ఏపీ ప్రభుత్వం తరపున మంత్రి నారాయణ స్వాగతం పలికారు. సీఎం విజయ్‌ను చూసేందుకు పెద్ద సంఖ్యలో అభిమానులు రావడంతో ఎయిర్‌పోర్టు ప్రాంగణంలో సందడి నెలకొంది. అనంతరం ఎయిర్‌పోర్ట్ నుంచి దుర్గమ్మ ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. సీఎం విజయ్ వెంటనే మంత్రి నారాయణ, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉన్నారు.తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ మంగళవారం సాయంత్రం 4.30 గంటలకు ఇంద్రకీలాద్రిలో అమ్మవారిని దర్శించుకున్నారు. అంతకుముందు విజయ్‌కు ఆలయ మర్యాదలతో దేవాదాయ శాఖ అధికారులు, దుర్గగుడి అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. దుర్గమ్మ సన్నిధిలో విజయ్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రిగా విజయ్ బాధ్యతలు స్వీకరించాక ఆయన ఆంధ్రప్రదేశ్‌కు రావడం ఇదే మొదటిసారి.కాగా, విజయ్ చెన్నై నుంచి విమానంలో గన్నవరం ఎయిర్‌పోర్టుకి చేరుకున్నారు. అక్కడి నుంచి విజయ్ నేరుగా ఇంద్రకీలాద్రి చేరుకున్నారు. విజయ్ పున్నమి ఘాట్‌లో జరుగుతున్న విజయవాడ ఉత్సవ్ 2.0లోనూ పాల్గొననున్నారు. మంగళవారం రాత్రి 9 గంటలకు ఆయన చెన్నై వెళ్తారు.

డెవలప్‌మెంట్ అథారిటీ, టీటీడీ పరిధిలో రూ.3,222 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. తిరుమలకు వచ్చే భక్తుల సౌకర్యాలను కల్పించేందుకు రూ.2,750 కోట్లతో సమీకృత టౌన్‌షిప్ నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సురక్షితమైన, ఆధ్యాత్మిక అనుభూతిని అందించేలా తిరుపతిలోని అలిపిరి సమీపంలో ఎస్వీ జూపార్కు రహదారి వద్ద సమీకృత యాత్రికుల టౌన్‌షిప్‌ను అభివృద్ధి చేస్తున్నారు. మొత్తం రూ.2,750 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఈ ప్రాజెక్టులో వసతి, అన్నప్రసాదం, విశ్రాంతి, రవాణా, పార్కింగ్, వైద్య సేవలు, డిజిటల్ సమాచార కేంద్రాలు సహా భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలను ఒకేచోట అందుబాటులోకి తీసుకురాను న్నారు. భక్తుల వసతి కోసం రూ.1,332 కోట్లతో నాలుగు బ్లాకుల్లో పది అంతస్తుల చొప్పున మొత్తం 2,700 గదులను నిర్మించనున్నారు. వీటి ద్వారా రోజుకు సుమారు 15 వేల మంది భక్తులకు వసతి కల్పించే అవకాశం ఉంది. తిరుమల కొండపై వసతులపై ఒత్తిడిని తగ్గించడంతోపాటు, తిరుపతిలోనే భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. అన్నదానం అత్యంత పవిత్రమైన సేవ అని పేర్కొన్న ముఖ్యమంత్రి... ఆకలితో వచ్చిన భక్తులకు అన్నప్రసాదం, అలసిపోయిన వారికి వసతి కల్పించడం ద్వారా దేవదేవుడికి సేవ చేసినట్లేనని అన్నారు. ఇందులో భాగంగా రూ.160 కోట్లతో నిర్మించనున్న అన్నప్రసాద కేంద్రంలో ఒకేసారి 6 వేల మంది భక్తులకు ఆహారాన్ని అందించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల వాహనాల పార్కింగ్ సమస్యను పరిష్కరించేందుకు రూ.311 కోట్లతో 4,500 వాహనాలు నిలిపే బహుళ అంతస్తుల పార్కింగ్ సముదాయాన్ని నిర్మిస్తున్నారు. రూ.90 కోట్లతో 30 బస్ బేలతో కూడిన సమీకృత రవాణా టెర్మినల్‌ను ఏర్పాటు చేస్తున్నారు.తిరుపతి నగరంలో పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీ, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూ.242 కోట్ల అంచనా వ్యయంతో తొమ్మిది మాస్టర్ ప్లాన్ రహదారులను నిర్మించనున్నారు. మొత్తం 20 కిలోమీటర్ల మేర చేపట్టే ఈ పనుల్లో తుడా రూ.127 కోట్లతో 16.50 కిలోమీటర్లు, టీటీడీ రూ.115 కోట్లతో 3.60 కిలోమీటర్ల రహదారులను అభివృద్ధి చేయనున్నాయి. ఈ రహదారులు జాతీయ రహదారులు 140, 71 మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేయడంతోపాటు, తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయానికి వెళ్లే భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని కల్పించనున్నాయి.

# వైఎస్ జగన్‌తో పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్ల భేటీ

మేయర్, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థులపై వైఎస్సార్‌సీపీ కసరత్తు చేస్తోంది. ఇప్పటికే నెల్లూరు మేయర్ అభ్యర్థిగా ఆనం విజయ్‌కుమార్ రెడ్డి ఖరారయ్యారు. మిగతా అభ్యర్థులపై వైఎస్ జగన్ చర్చిస్తున్నారు. ఒకట్రెండు రోజుల్లో అభ్యర్థులంతా ఖరారయ్యే ఛాన్స్ ఉంది.కాగా, తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో నిన్న (సోమవారం) పార్టీ అనుబంధ విభాగాల రాష్ట్ర అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్లు, జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్లతో సమావేశం నిర్వహించారు. స్థానిక ఎన్నికలే అజెండాగా జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా సజ్జల రామకృష్ణారెడ్డి విచ్చేసి దిశానిర్దేశం చేశారు. పార్టీకి ప్రతి అనుబంధ విభాగం కీలకమన్నారు. అన్ని విభాగాలు సమర్థంగా పనిచేసి లక్ష్యాలను సాధించాలన్నారు.వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కడప అమీన్ పీర్ దర్గా ప్రతినిధులు కలిశారు. తాడేపల్లిలోని వైఎస్ జగన్ నివాసంలో కడప అమీన్ పీర్ దర్గా ప్రతినిధులు కలిసి ఉర్సు ఉత్సవాలకు ఆహ్వానం అందించారు. ఈ నెల 24 నుండి జరుగనున్న ఉర్సు ఉత్సవాలకు రావాల్సిందింగా వైఎస్ జగన్‌కు ఆహ్వాన పత్రిక అందజేశారు. వైఎస్ జగన్‌ను కలిసిన వారిలో దర్గా పీఠాధిపతి ఖ్వాజా సయ్యద్ షా ఆరిఫుల్లా హుస్సేనీ, చీఫ్ ముజావర్ అమీరుద్దిన్, ఇతర ప్రతినిధులు ఉన్నారు. దీనిలో భాగంగా వారికి ఉర్సు ఉత్సవాలను ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించాలని వైఎస్ జగన్ సూచించారు. 'మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే పవిత్ర స్థలం కడప అమీన్ పీర్ దర్గా. అన్ని వర్గాల ప్రజలు భక్తిశ్రద్ధలతో దర్గాను దర్శించుకుంటారు. హిందూ--ముస్లిం ఐక్యత, పరస్పర గౌరవం, సోదరభావమే మన సమాజ బలం. మత సామరస్యాన్ని మరింత బలోపేతం చేసే వేదికగా ఉర్సు ఉత్సవాలు నిలవాలి. అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి ఉర్సు ఉత్సవాల్లో పాల్గొనాలి. సామరస్య సందేశాన్ని చాటాలి' అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం పని చేస్తోంద'ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. పరిశ్రమలకు రాష్ట్రంలో అపార అవకాశాలున్నాయి. వాటిని అందిపుచ్చుకొని, ఆంధ్రప్రదేశ్ పురోగతిలో పెట్టుబడిదారులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కాకినాడ జేఎన్టీయూలో సోమవారం జరిగిన సీఐఐ ప్రాంతీయ సదస్సుకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... "విశ్రాంత ఉద్యోగుల ప్యారడైజ్ నగరంగా భావించే కాకినాడలో తొలిసారి సీఐఐ ప్రాంతీయ సదస్సు జరగడం ఆనందంగా ఉంది. విశాఖపట్నం తర్వాత రాష్ట్రంలో రెండో ప్రాంతీయ సదస్సుకు కాకినాడ వేదిక కావడం గొప్ప మైలురాయి. కాకినాడ పారిశ్రామిక ప్రగతి చరిత్రలో రూ.6,347 కోట్ల పెట్టుబడులు రావడం కొత్త అవకాశాలకు పునాది వేస్తుంది. ఈ ప్రాంతం మరింత పురోగతి చెందడానికి ఇది ఇంధనంగా పని చేస్తుంది. 16 ఎంఓయూల ద్వారా రూ.4,652 కోట్లు పెట్టుబడులు, రూ.2,090 కోట్లతో పూర్తయిన 4 ప్రత్యేక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు జరగడం శుభసూచకం. ఈ ప్రాజెక్టుల ద్వారా కాకినాడ, చుట్టుపక్కల ప్రాంతాల్లో 18 వేల మందికి ఉపాధి లభించనుంది. ఇది యువతకు ఉపాధి భరోసాను ఇవ్వడంతోపాటు ఎన్నో కుటుంబాలకు ఓ ఆసరాను చూపించే గొప్ప కార్యక్రమంగా నిలిచిపోతుంది.

# ఆత్మకూరు బైపాస్ రోడ్డుకు వాయుపుత్ర మార్గ్‌గా నామకరణం

పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడారు. రూ.8.91 లక్షల వ్యయంతో నిర్మించిన నాలుగు లైన్ల రహదారితో పట్టణ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నామని వెల్లడించారు.మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చొరవతో ఈ బైపాస్ రోడ్డు అభివృద్ధి చెందిందని పవన్ కళ్యాణ్ తెలిపారు. ముంబై జాతీయ రహదారి నుంచి ఆత్మకూరు పట్టణానికి బైపాస్ రోడ్డును అనుసంధానం చేస్తున్నామని వివరించారు. రెండున్నర కిలోమీటర్ల మేర బైపాస్ రహదారిని నిర్మిస్తున్నామని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.నెల్లూరు నగరాన్ని అత్యంత సుందరంగా మార్చాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నామని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి వ్యాఖ్యానించారు. మినీబైపాస్ రోడ్డులో ఐకానిక్ జాతీయ జెండాను ఏర్పాటు చేస్తున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడారు. నుడా ఆధ్వర్యంలో 105 అడుగుల ఎత్తుండే అతిపొడవైన స్థంభంపై జాతీయ జెండాను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.ప్రజల్లో దేశభక్తిని పెంపొందించడమే తమ లక్ష్యమని కోటంరెడ్డి చెప్పారు. స్వాతంత్ర సమరయోధులు, దండి పోరాట యాత్రల చిత్రాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. నెల్లూరుకు మహానగరాల నుంచి యాత్రికులు వచ్చేంతగా సుందరంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. 'ఐ లవ్ నెల్లూరు'.. అనే నినాదాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తామని కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు.మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ గా ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారుగ్రామీణ మౌలిక సదుపాయాల బలోపేతమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఆత్మకూరు ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేస్తూ, ఎన్‌హెచ్-67 నుంచి ఆత్మకూరు బైపాస్ వరకు రూ. 8.91 కోట్ల వ్యయంతో నాలుగు లేన్ల రహదారిని అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. మొత్తం 2.2 కిలోమీటర్ల మేర ఆధునిక హంగులతో రూపుదిద్దుకున్న ఈ రహదారికి వాయుపుత్ర మార్గ్ గా నామకరణం చేసినట్లు వెల్లడించారు. మంగళవారం మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి ఆత్మకూరు రహదారిని వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... "ఆత్మకూరు ప్రజల చిరకాల స్వప్నమైన చీన-67 నుంచి ఆత్మకూరు బైపాస్ వరకు నాలుగు వరుసల రహదారి విస్తరణ పనులు సాకారం కావడం ఎంతో సంతోషకరం. ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు కల్పించడంతో పాటు, ట్రాఫిక్ సమస్యలను తగ్గించి, ఈ ప్రాంత అభివృద్ధికి మరింత ఊతమిచ్చే లక్ష్యంతో మొత్తం రూ. 8.91 కోట్లతో ఈ అభివృద్ధి పనులు చేపట్టాం. గౌరవ దేవాదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారి ప్రత్యేక విజ్ఞప్తి మేరకు చేపట్టిన ఈ పనుల్లో భాగంగా పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ. 6.31 కోట్ల వ్యయంతో 2.2 కిలోమీటర్ల మేర నాలుగు లైన్ల రహదారిని విస్తరించాం. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ నిధుల ద్వారా రూ.2.60 కోట్లతో సెంట్రల్ డివైడర్, వీధి దీపాలు, సుందరీకరణ తదితర పనులు చేపట్టనున్నాం. ఆత్మకూరు పట్టణ ప్రజలు నిత్యం జాతీయ రహదారి ఎన్‌హెచ్-67కు చేరుకునేందుకు ఈ మార్గంపైనే ఆధారపడేవారు. ఇరుకైన రహదారి, గుంతల కారణంగా స్థానికులు, విద్యార్థులు, రైతులు రాకపోకల్లో అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ సమస్యను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టడంతో జాతీయ రహదారిని తలపించేలా నాణ్యతకు ప్రాధాన్యమిస్తూ రహదారిని అభివృద్ధి చేశాం.

# ఏజెన్సీ కానిస్టేబుల్ పోస్టుల్లో 75 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి

ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా స్పందించారు. 1988లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 109, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత 2018లో ఇచ్చిన గెజిట్ నోటిఫికేషన్ 49 ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లో కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎస్టీలకు 75 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సి ఉందని పేర్కొన్నారు. 2026లో పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు జారీ చేసిన నియామక నోటిఫికేషన్‌లో ఏజెన్సీ ప్రాంతాల్లో ఎస్టీ రిజర్వేషన్లను అమలు చేయలేదని కవిత ఆరోపించారు. దీంతో ఆదివాసీ, గిరిజన యువత కానిస్టేబుల్ ఉద్యోగాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఇచ్చిన 2015, 2018, 2022 కానిస్టేబుల్ నియామక నోటిఫికేషన్లలో ఆదివాసీ, గిరిజనులకు ఏజెన్సీ ప్రాంతాల్లో 75 శాతం రిజర్వేషన్లు అమలు చేసి 2026 నోటిఫికేషన్ లో ఇవ్వకపోవడం ఎస్టీల హక్కులను హరించడమేనని పేర్కొన్నారు. తాజా పరిస్థితి వల్ల ఆసిఫాబాద్, నాగర్‌కర్నూల్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, ఆదిలాబాద్, మంచిర్యాల, వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలకు చెందిన ఆదివాసీ, గిరిజన యువత 400కు పైగా కానిస్టేబుల్ ఉద్యోగాలు కోల్పోబోయే అవకాశం ఉందన్నారు.హోం శాఖ బాధ్యతలను కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకుని ఆదివాసీ, గిరిజన యువతకు సంపూర్ణ న్యాయం చేయాలని కవిత డిమాండ్ చేశారు. 2026 కానిస్టేబుల్ నియామక నోటిఫికేషన్‌లో అవసరమైన మార్పులు మరియు సవరణలు చేసి ఏజెన్సీ ప్రాంతాల్లో 75 శాతం ఎస్టీ రిజర్వేషన్లను అమలు చేయాలని ఆమె ఎక్స్ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. ఇల్లందు పట్టణంలో ఈ ఏడాది దసరా వేడుకలను ఫారెస్ట్ గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర, కమిషనర్ సందీప్ తెలిపారు. మంగళవారం ఫారెస్ట్ గ్రౌండ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో ఇదే మైదానంలో దసరా ఉత్సవాలు నిర్వహించేవారని, అనంతరం జేకే కాలనీలోని సింగరేణి గ్రౌండ్‌కు మార్చినట్లు గుర్తుచేశారు. పట్టణ ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని తిరిగి ఫారెస్ట్ గ్రౌండ్‌లో నిర్వహించాలని నిర్ణయించినట్లు వివరించారు.మైసూర్ దసరా ఉత్సవాలను తలపించేలా ఏర్పాట్లు చేస్తున్నామని, ఒకే రోజు నిర్వహించే వేడుకల్లో సంప్రదాయబద్ధంగా జమ్మి పూజ, రావణ దహనంతో పాటు జబర్దస్త్ కళాకారుల వినోద కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ప్రజలు కుటుంబ సమేతంగా పాల్గొనేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

RNI : APTEL/25/A0108
మహి న్యూస్
www.mahinewsindia.com
epaper: https://epaper.mahinewsindia.com
తెలుగు దినపత్రిక
వికారాబాద్ జిల్లా
గురువారం - 15 - అక్టోబర్ - 2026

# సొంత ఇంటి కల నెరవేరింది

## :-పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ కొడుకుల రజిత వెంకటేష్

**పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్, పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ అయూబ్, కౌన్సిలర్ బాదాం అఖిల శ్రీనివాస్ గుప్తా, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఆనం ఆంజనేయులు, పట్టణ అధ్యక్షుడు గుండెల రామకృష్ణారెడ్డి, నవాజ్ లతో కలిసి ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించారు**



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పేదవాడి సొంత ఇంటి కల నెరవేరిందని పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ అన్నారు. పరిగి మున్సిపల్ కేంద్రంలోని 16వ వార్డులో దోమ వరలక్ష్మి శ్రీనివాస్ దంపతులకు వచ్చిన ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అధికారంలోకి వచ్చిన పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. గతంలో పరిగిలో ఎప్పుడు జరగని అభివృద్ధి పనులు ఇప్పుడు జరుగుతున్నాయని ప్రతి సంక్షేమ పథకం పేదవాడికి అందుతుందని పేర్కొన్నారు. పరిగి మున్సిపల్ పరిధిలో అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లును ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం



ఎప్పుడూ అధికారంలోకి వచ్చినా ప్రతి పేదవాడికి ఇండ్లు రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వడం జరుగుతున్నదని పేర్కొన్నారు. ఇప్పుడు పేద ప్రజల దగ్గర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే గ్రామాలలో కనబడుతున్నాయని వార్డులలో కనబడుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి పిఎసిఎస్ డైరెక్టర్ పర్ష మౌని చిన్న నర్సింలు, కౌన్సిలర్స్ అజాజ్, యూసుఫ్, ఆరిఫ్, మాజీ కౌన్సిలర్ గొల్ల మల్లేష్, తావూరియా నాయక్, ప్రభాకర్ రెడ్డి, కుడుముల యాదయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దోమ శ్రీనివాస్, రాజశేఖర్ వంశీ శ్రీకాంత్ ప్రకాష్ చింటూ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# ఇంతకుముందు ఓటు హక్కు ఉన్నవారు మళ్లీ అప్లై చేసుకోవాలి

## -పరిగి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండెల రామకృష్ణ రెడ్డి



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్)::పరిగి మున్సిపల్ పరిధిలోని ఓటర్లందరికి నేటి నుంచి ఈ నెల చివరి వరకు సర్ ప్రక్రియలో భాగంగా స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం బి ఎల్ వో లు పరిగి లోని వివిధ వార్డులలో అందుబాటులో ఉంటారు కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పరిగి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండెపల్లి రామకృష్ణారెడ్డి కోరారు. నోటీసులు తీసుకొని ఇవ్వనివారు డైరెక్ట్ గా రానివారు బిఎల్ఓ లకు మీ యొక్క పత్రాలను వాట్సప్ చేసిన తెలియజేసిన కూడా వాళ్లు తీసుకుని క్లియర్ చేస్తారు అని అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఓటును కాపాడడమే కాంగ్రెస్ పార్టీ యొక్క లక్ష్యం. కావున ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరు అని తెలిపారు. రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలకు సంబంధించిన ఓటును కూడా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఇంతకుముందు ఓటు హక్కు కలిగి ఉన్నవారు కూడా మళ్లీ అప్లై చేసుకోవాలి. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కు సంబంధించిన ఓటు హక్కును ఫామ్ 18 ద్వారా ఆన్లైన్/ ఆఫ్లైన్ అప్లై చేసుకోవచ్చు. ఎవరికైనా ఫామ్ 18 కావాలనుకుంటే పరిగి లోని ఎమ్మెల్యే కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయి వినియోగించుకోగలరు అని అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన బిఎల్ఏలు ఈ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంలో తప్పకుండా పాల్గొనాలని సూచించారు.

# వైఎస్సార్సీపీ టీయూసీ రాష్ట్ర కార్యదర్శిగా వుంగరాల లక్ష్మణరావు

## పార్టీ అధినేత వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపిన లక్ష్మణరావు




తాళ్లరేవు, మహి న్యూస్, అక్టోబర్ 14: కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం పోలేకురు పంచాయతీ పరిధిలోని సంకటరేవు గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు, వైఎస్సార్ యువసేన రాష్ట్ర మాజీ అధ్యక్షుడు వుంగరాల లక్ష్మణరావును వైఎస్సార్సీపీ టీయూసీ రాష్ట్ర కార్యదర్శిగా పార్టీ అధిష్ఠానం నియమించింది. ఈ సందర్భంగా తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లక్ష్మణరావు మాట్లాడుతూ, పార్టీకి తాను అందించిన సేవలను గుర్తించి రాష్ట్ర స్థాయి పదవి అప్పగించిన పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్టీ ముఖ్య నాయకులు సజ్జల రామకృష్ణారెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, చిర్ల జగ్గిరెడ్డి, పొన్నాడ వెంకట సతీష్ కుమార్, పితాని బాలకృష్ణ తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని లక్ష్మణరావు పేర్కొన్నారు.

# ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్లను దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



విజయవాడ/ఇంద్రకీలాద్రి, మహి న్యూస్, అక్టోబర్ 14 : విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానాన్ని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం సందర్శించి, శ్రీ మహా చండీదేవి అలంకృత కనకదుర్గమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్రపతిగా విజయవాడకు విచ్చేసిన ఆమెకు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), దుర్గగుడి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ ఘనంగా స్వాగతం పలికారు. ఆలయానికి చేరుకున్న రాష్ట్రపతి భక్తులకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు సైతం అభివాదం చేస్తూ ఆలయంలోకి ప్రవేశించారు. ఆలయ అర్చక స్వాములు, వేద పండితులు సంప్రదాయ ఆలయ మర్యాదలతో రాష్ట్రపతికి స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అంతరాలయంలోకి వెళ్లి శ్రీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. రాష్ట్రపతి సుమారు 8 నిమిషాల పాటు అంతరాలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆశీర్వచన మండపంలో వేద పండితులు రాష్ట్రపతికి వేదాశీస్సులు, ప్రసాదాలు అందజేశారు. దేవస్థానం ఈవో వీకే శీనానాయక్ అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించగా, రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత శేష వస్త్రాలను రాష్ట్రపతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ కార్యదర్శి కే. కన్నబాబు, కమిషనర్ కే. రామచంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగో రోజు దసరా మహోత్సవాల్లో 750 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలు




విజయవాడ, మహి న్యూస్, అక్టోబర్ 14:+దసరా మహోత్సవాల్లో భాగంగా ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానానికి విచ్చేస్తున్న భక్తులకు నాలుగో రోజు 750 మంది ఎన్టీఆర్ జిల్లా జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) వాలంటీర్లు వివిధ సేవలను అందించారు. అదేవిధంగా సరస్ మేళాలో 100 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తమ సేవలను అందిస్తున్నారని జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, జిల్లా పర్యాటక శాఖ అధికారి డాక్టర్ కొల్లేటి రమేష్ తెలిపారు. ఇంద్రకీలాద్రిపై వాలంటీర్లు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో సహకరించడం, భక్తుల క్యూ లైన్లను క్రమబద్ధీకరించడం, మజ్జిగ, పాలు పంపిణీ చేయడం వంటి సేవలను చేపట్టారు. వికలాంగులకు అవసరమైన సహాయాన్ని అందించడంతో పాటు వైద్య సేవల్లో సహకరించారు. అమ్మవారి కుంకుమ ప్యాకింగ్ కార్యక్రమంలోనూ వాలంటీర్లు చురుకుగా పాల్గొన్నారు. సరస్ మేళాలో సైతం 100 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వివిధ సేవలను అందిస్తూ సందర్శకులకు సహకరిస్తున్నారు. భక్తులకు సేవలు అందించడం ఎంతో ఆనందంగా ఉందని వాలంటీర్లు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవల పట్ల భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తూ వారి సేవా స్ఫూర్తిని అభినందించారు. "చీశీ వీవ, దీబ్ˉశీబ" అనే నినాదంతో ముందుకు సాగుతున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వ్యక్తిగత ప్రయోజనాల కంటే సమాజ సేవకే ప్రాధాన్యతనిస్తూ, దసరా మహోత్సవాలకు విచ్చేస్తున్న భక్తులకు అంకితభావంతో సేవలందిస్తున్నారు. దసరా మహోత్సవాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అందిస్తున్న సేవలను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అభినందించారు. భక్తులకు మెరుగైన సేవలు అందించడంలో యువత చూపుతున్న చొరవ, క్రమశిక్షణ, సేవా దృక్పథం ప్రశంసనీయమని పేర్కొన్నారు.



# తీహార్ జైల్లో సీజేపీ నేతలు.. బెయిల్ పిటిషన్ దాఖలు




న్యూఢిల్లీ: జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపిన వ్యవహారంలో అరెస్టయిన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలను కోర్టు ఐదు రోజుల జ్యుడీషియల్ కస్టడీకి పంపడంతో తీహార్ జైలుకు తరలించారు. భద్రతా కారణాలు, విచారణ నిబంధనల దృష్ట్యా వీరిద్దరినీ ఒకే చోట కాకుండా వేర్వేరు జైళ్లలో ఉంచారు. సౌరవ్ దాస్‌ను జైలు నంబర్ 2లో ఉంచగా, అశుతోష్ రాంకాను తీహార్‌లోని జైలు నంబర్ 4లో ఉంచారు. ఇటీవల నిరసన ప్రదేశాల జాబితా నుంచి తొలగించిన జంతర్ మంతర్ పరిసరాల్లో చట్టవిరుద్ధంగా వ్యవహరించారనే ఆరోపణలతో వీరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గతంలో ఇచ్చిన హామీలను అతిక్రమించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించారని, రిపీట్ అఫెండర్లుగా భావిస్తూ వీరిపై బీఎన్ఎస్ఎస్ సెక్షన్ల కింద చర్యలు చేపట్టి జైలుకు పంపారు. ఇదే వ్యవహారంలో మరో సభ్యుడు అజింక్యా షిండేకు షరతులతో కూడిన బెయిల్ లభించగా, ఈ ఇద్దరు కీలక నేతలు మాత్రం తీహార్ జైలు పాలయ్యారు. ప్రస్తుతం తీహార్ జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్న సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ వారి తరఫు న్యాయవాదులు పాటియాలా హౌస్ కోర్టులో రెగ్యులర్ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. వీరి నిర్బంధం, జైలుకు తరలించిన విధానంపై రాజకీయ వర్గాల్లోనూ తీవ్ర చర్చ మొదలైంది. వీరి బెయిల్ పిటిషన్‌పై కోర్టు నిర్ణయం వెలువడే వరకు ఇద్దరూ తీహార్‌లోని నిర్దేశిత జైలు గదుల్లోనే న్యాయపరమైన కస్టడీలో ఉండనున్నారు.

# జైపూర్‌లో 'డ్రీమ్‌లైనర్' అత్యవసర ల్యాండింగ్

న్యూఢిల్లీ: జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్ నగరం నుంచి ఢిల్లీకి బయలుదేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ (విమానం నం. AI 2030)కు బాంబు బెదిరింపు రావడంతో తీవ్ర కలకలం రేగింది. దీంతో అప్రమత్తమైన అధికారులు విమానాన్ని వెంటనే రాజస్థాన్‌లోని జైపూర్ విమానాశ్రయానికి మళ్లించారు. బుధవారం ఉదయం 9:45 గంటల సమయంలో ఈ విమానం జైపూర్ విమానాశ్రయంలో అత్యవసరంగా, సురక్షితంగా ల్యాండ్ అయింది. హైజాక్ వంటి అత్యవసర పరిస్థితుల్లో అనుసరించే అత్యున్నత స్థాయి భద్రతా నిబంధనలను అధికారులు వెంటనే అమలు చేశారు. విమానం నేలపైకి చేరిన తర్వాత భద్రతా సిబ్బంది అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తూ, నిచ్చెనలు ఏర్పాటు చేసి ప్రయాణికులను కిందకు దించారు. అనంతరం విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయగా, వచ్చిన బాంబు బెదిరింపు కేవలం నకిలీదని తేలడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రయాణికులు, సిబ్బంది అంతా సురక్షితంగా ఉన్నారని విమానాశ్రయ వర్గాలు తెలిపాయి. తనిఖీలు పూర్తయ్యాక ప్రయాణికులు, సిబ్బందికి తదుపరి అనుమతులు ఇచ్చారు. ఈ అసౌకర్యానికి గాను ప్రయాణికులకు ఉచితంగా ఇతర ప్రయాణ ఏర్పాట్లు చేసుకునేందుకు (రీషెడ్యూలింగ్) అవకాశం కల్పించడంతో పాటు, ప్రయాణాన్ని రద్దు చేసుకోవాలనుకునే వారికి పూర్తి రుసుమును రీఫండ్ చేస్తామని ఎయిర్ ఇండియా ప్రకటించింది.

# 9/11 రోజున ట్రంప్ ఎక్కడున్నారు? ఆయన వాదనలో వాస్తవమెంత?

ఇటీవల ఫాక్స్ న్యూస్‌లో ప్రసారమైన ఒక ఇంటర్వ్యూలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 9/11 రోజున తాను రెండో విమానం వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లోని సౌత్ టవర్‌ను ఢీకొట్టడం చూశానని హోస్ట్ ట్రే గౌడీతో అన్నారు. ఈసారి ఆయన చేసిన కొత్త వాదన ఏమిటంటే.. దాడి సమయంలో కూలిపోతుందేమోననే భావన కలిగించిన ఒక భవనం నుండి ఫైర్‌ఫైటర్స్ తనను ఎత్తుకుని బయటకు తీసుకెళ్లారని చెప్పారు. 2026, సెప్టెంబర్ 8న వైట్ హౌస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ విషయం ప్రస్తావనకు వచ్చింది. 9/11 దాడుల 25వ వార్షికోత్సవానికి కొద్ది రోజుల ముందు ఎమర్జెన్సీ రెస్పాండర్స్ గౌరవార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.



## ఫైర్‌ఫైటర్స్ రక్షించిన తీరు..

దాడులు జరిగిన కొద్దిసేపటికే తమ ఉద్యోగుల బృందాన్ని సురక్షిత ప్రాంతానికి తీసుకెళ్లినట్లు ట్రంప్ చెప్పారు. సమీపంలోని 'వన్ లిబర్టీ ప్లాజా' భవనం.. దీనిని ఆయన 'యునైటెడ్ స్టేట్స్ స్టీల్ బిల్డింగ్' అని పేర్కొన్నారు. దాని నుండి విరిగిపడుతున్న శబ్దాలు రావడం ప్రారంభమైనప్పుడు, ఇద్దరు ఫైర్‌ఫైటర్స్ తనను పట్టుకుని సురక్షితంగా బయటకు తీసుకెళ్లారని ఆయన తెలిపారు. సీఎన్ఎన్ కథనం ప్రకారం, ట్రంప్ ఈ సంఘటనను వివరిస్తూ ఇలా అన్నారు..' నేను న్యూయార్క్‌లో ఒక పెద్ద భవనాన్ని నిర్మిస్తున్నాను, ఘటన జరిగిన వెంటనే నా బృందాన్ని అక్కడికి తీసుకెళ్లాను. యునైటెడ్ స్టేట్స్ స్టీల్ బిల్డింగ్ కదిలిపోతోంది. నిజంగానే శబ్దాలు వస్తున్నాయి. అది కూలిపోతుందని మేము అనుకున్నాం. అది నేటికీ అలాంటి శబ్దాలు చేస్తూనే ఉంది. కానీ అది ఎప్పుడూ కూలిపోలేదు, అది నాకు గుర్తుంది. ఆ ఇద్దరు ఫైర్‌మెన్‌లను నేను ఎప్పటికీ మర్చిపోలేను.' అనిఅన్నారు.

## 'ఆ భవనం కూలిపోతుందని..'

'అది మాపై పడిపోతుందని మేము భావించాం, అప్పుడు ఇద్దరు ఫైర్‌మెన్ నన్ను పట్టుకున్నారు. 'ఇక్కడి నుండి వెళ్లిపోవాలి' అని వారు చెప్పారు. నిజంగానే వారు నన్ను పైకి ఎత్తుకున్నారు. నన్ను ఎత్తుకుని నాతో పాటు పరుగెత్తడం మొదలుపెట్టారు. నేను 'మిత్రులారా, నేను స్వయంగా పరుగెత్తగలను' అని చెప్పాను. కానీ వారు నన్ను మోసుకుంటూ వెళ్లారు. వారు ఆ భవనం కూలిపోతుందని వారు భావించారు. అయినప్పటికీ అది కూలలేదు.' అని అన్నారు. ట్రంప్ చేసిన ఈ కొత్త వాదనపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎందుకంటే ఆ రోజున ట్రంప్ 'వన్ లిబర్టీ ప్లాజా' లోపల ఉన్నారని లేదా ఫైర్‌ఫైటర్స్ ఆయనను అక్కడి నుండి బయటకు తీసుకొచ్చారని ధృవీకరించే బహిరంగ ఆధారాలు గానీ, రికార్డులు గానీ ఏవీ లేవు.

## 'సహాయక చర్యల్లో పాలుపంచుకున్నా'

9/11 గురించి ఆయన చెప్పిన ఉదాహరణ ఇదొక్కటే కాదు..దాడుల అనంతర పరిస్థితులను తాను చూశానని, సహాయక చర్యల్లో పాలుపంచుకున్నానని గతంలో కూడా ఆయన పలుమార్లు పేర్కొన్నారు. అయితే ఆయన ప్రకటనలలో ఎప్పటికప్పుడు చాలా మార్పులు కనిపించాయి. 2026 ఆగస్టులో 'నేను రెండో విమానం ఢీకొట్టడం చూశాను' అని ట్రంప్ అన్నారు. ఫాక్స్ న్యూస్‌లో ప్రసారమైన ఒక ఇంటర్వ్యూలో, ట్రంప్ హోస్ట్ ట్రే గౌడీకి రెండో విమానం వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లోని సౌత్ టవర్‌ను ఢీకొట్టడం చూశానని చెప్పారు. అదే ఇంటర్వ్యూలో, తాను న్యూయార్క్‌లో ఒక పెద్ద భవనాన్ని నిర్మిస్తున్నానని, దాడుల మరుసటి రోజే తన నిర్మాణ కార్మికులతో కలిసి అక్కడికి వెళ్లినట్లు కూడా ట్రంప్ చెప్పారు.

## 'చాలా మంది దూకడం చూశాను'

2016లో బఫెలోలో జరిగిన ఎన్నికల ర్యాలీలోనూ ఆయన ఇలాంటి వాదనే చేశారు. ' ఆరోజు జనం భయాందోళనల మధ్య ఉన్నారు. శిథిలాలను తొలగించడంలో సహాయం చేసిన ప్రతి వ్యక్తి.. నేను అక్కడ ఉన్నాను, నేను చూశాను, నేను కూడా కొద్దిగా సహాయం చేశాను. మనందరిపై ఏమి పడబోతోందో ఎవరికీ తెలియదు' అని చెప్పారన్నారు. 2015లో ట్రంప్ వరల్డ్ ట్రేడ్ సెంటర్ నుండి ప్రజలు కిందకు దూకడం తాను చూశానని విచిత్రమైన వాదన చేశారు. ఆయన అపార్ట్‌మెంట్ దాడులు జరిగిన ప్రదేశానికి నాలుగు మైళ్ల దూరంలో ఉన్నప్పటికీ, 'చాలా మంది దూకారు, నేను దానిని చూశాను. నా అపార్ట్‌మెంట్ నుండి ఒక దృశ్యం కనిపించేది... నేను కనీసం 10 మంది దూకడం చూశాను' అని చెప్పారు.

## 'ఎలాంటి ప్రామాణిక ఆధారాలు లేవు'

అదే ఏడాది, జెర్సీ సిటీలో వేలాది మంది ప్రజలు (ప్రత్యేకించి అరబ్ వర్గం వారు) భవనం కూలిపోతున్నప్పుడు వేడుకలు చేసుకోవడం తాను చూశానని కూడా ఆయన పేర్కొన్నారు. ఈ వాదనకు సైతం ఎలాంటి ప్రామాణిక ఆధారాలు ఎన్నడూ లభించలేదు. కాగా 9/11 సహాయక చర్యల సమయంలో న్యూయార్క్ ఫైర్ డిపార్ట్‌మెంట్‌లో బెటాలియన్ చీఫ్‌గా పనిచేసిన రిచర్డ్ ఎల్లెస్ 2019లో 'పొలిటిఫ్యాక్ట్'తో మాట్లాడుతూ, ట్రంప్ 'గ్రౌండ్ జీరో'లో ఉన్నారన్న విషయం గానీ లేదా అక్కడికి కార్మికులను తీసుకువచ్చారన్న విషయం గానీ తనకు తెలియదని చెప్పారు. 'ఖచ్చితంగా దీనికి సంబంధించిన రికార్డు ఉండాలి, ఎందుకంటే అక్కడ పనిచేసిన ప్రతి ఒక్కరూ పోలీసులు, ఫైర్ డిపార్ట్‌మెంట్ పర్యవేక్షణలోనే పనిచేశారు' అని ఎల్లెస్ స్పష్టం చేశారు.

## 'అదే నిజమైతే ప్రధాన వార్తగా వచ్చేది'

దాడులు జరిగిన కొద్ది రోజుల తర్వాత, సెప్టెంబర్ 13, 2001న ట్రంప్ గ్రౌండ్ జీరో సమీపంలో కనిపించిన మాట వాస్తవమే. ఆ రోజు ఆయన జర్మన్ టీవీ ఛానల్ ఎన్24తో మాట్లాడుతూ, తమ 100 మందికి పైగా కార్మికులు అక్కడ ఉన్నారని, మరో 125 మంది వస్తున్నారని చెప్పారు. ఆ సమయంలో సైట్ వైపు వెళ్తున్న పోలీసు అధికారులకు ట్రంప్ హై-ఫైవ్ ఇచ్చినట్లు 'అసోసియేటెడ్ ప్రెస్' కూడా వార్త రాసింది. అయితే ట్రంప్ జీవిత చరిత్ర రచయిత టిమోతీ ఓ బ్రియన్ స్పందిస్తూ, ఆ సమయంలో ట్రంప్ ఆర్గనైజేషన్‌లో కేవలం డజను మంది మాత్రమే పనిచేస్తున్నారని, అందువల్ల వందలాది మంది కార్మికులు ట్రంప్ వద్ద అందుబాటులో ఉండటం సాధ్యం కాదన్నారు. ట్రంప్ ఆర్గనైజేషన్ మాజీ నిర్మాణ కార్యనిర్వాహకురాలు బార్బరా రెస్ కూడా ఈ వాదనలను తప్పుబడుతూ, 'ఒకవేళ ఆయన అక్కడ ఉండి, ఫైర్‌ఫైటర్స్ ఆయనను ఎత్తుకెళ్లినట్లయితే, మరుసటి రోజు 'ది టైమ్స్' పత్రికలో అది ప్రధాన వార్త అయ్యేది' అని పేర్కొన్నారు. 2001 సెప్టెంబర్ 11న రెండు విమానాలు న్యూయార్క్ నగరంలోని వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లోని ట్విన్ టవర్స్‌ను ఢీ కొన్నాయి. ఈ ఘటనను 9/11గా చెబుతుంటారు.

# ఇరాన్ కొత్త గేమ్.. ట్రంప్--నెతన్యాహుకు చుక్కలే!

ఇరాన్ యుద్ధంలో మరో కీలక మలుపు! అమెరికా, ఇజ్రాయెల్ దాడులతో సైనికంగా దెబ్బతిన్నా.. హార్ముజ్ జలసంధి వద్ద కొత్త వ్యూహాలతో ఇరాన్ ఎదురుదాడికి దిగుతోంది. చమురు నౌకలపై దాడులను పెంచడంతో పాటు, తమ ఆంక్షలను ఉల్లంఘించే నౌకలకు ఈ మార్గాన్ని మూసివేయాలని భావిస్తోంది. ప్రపంచ చమురు ధరలు తగ్గకుండా చూడటం, నవంబర్ 3న జరిగే అమెరికా మధ్యంతర ఎన్నికల్లో ట్రంప్ రిపబ్లికన్ల అవకాశాలను దెబ్బతీయడం కూడా తమ వ్యూహంలో భాగమని ఇరాన్ అధికారులు చెబుతున్నారు. మరోవైపు, ఇరాన్‌పై మళ్లీ భారీ సైనిక దాడులు చేయాలా? లేదంటే ఆర్థిక ఆంక్షలు, నౌకాదళ దిగ్బంధనంతో ఒత్తిడి కొనసాగించాలా? అనే విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సందిగ్ధంలో ఉన్నాడట. ఇటు ఇరాన్ అణు కార్యక్రమం తిరిగి ఊపందుకుంటోందన్న ఆందోళనతో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కొత్త దాడులకు ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం.

## హార్ముజ్ వద్ద కొత్త ఎత్తుగడలు

ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ దాడులు ప్రారంభమైనప్పటి నుంచి హార్ముజ్ జలసంధిపై పట్టు సాధించేందుకు ఇరాన్ ప్రయత్నిస్తోంది. యుద్ధానికి ముందు ప్రపంచ చమురు, ఎల్ఎన్జీ రవాణాలో దాదాపు ఐదో వంతు ఈ మార్గం నుంచే సాగేది. నౌకల రాకపోకలను పరిమితం చేసి అమెరికాపై ఒత్తిడి పెంచాలని టెహ్రాన్ భావిస్తోంది. గత పది రోజులుగా దాడుల వ్యూహాన్ని మార్చినట్లు ఇద్దరు సీనియర్ ఇరాన్ అధికారులు రాయిటర్స్‌కు వెల్లడించారు.

## చిన్న పడవలతో నిఘా.. ఆపై దాడులు!

అమెరికా దాడుల్లో ఇరాన్ రాడార్ వ్యవస్థలు దెబ్బతినడంతో ఇరాన్ ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్జీసీ) కొత్త పద్ధతిని అనుసరిస్తున్నట్లు అమెరికా సైనిక అధికారి తెలిపారు. ఆయుధాలు లేని చిన్న పడవల్లో నిఘా సిబ్బందిని పంపి, అమెరికా నౌకాదళంతో పాటు ఇతర లక్ష్యాల కదలికలను గుర్తిస్తున్నట్లు వివరించారు. గత వారం ఇలాంటి ఓ పడవలోని సిబ్బంది సమాచారాన్ని ఐఆర్జీసీకి చేరవేస్తున్నట్లు గుర్తించిన అమెరికా బలగాలు వారిని బయటకు పంపించి, పడవను ధ్వంసం చేశాయని తెలిపారు. ఈ ఘటనలో ప్రాణనష్టం జరగలేదన్నారు.

## గల్ఫ్ ఆఫ్ ఒమన్ వరకూ విస్తరణ?

హార్ముజ్‌కే పరిమితం కాకుండా గల్ఫ్ ఆఫ్ ఒమన్, ఖతార్, యూఏఈ తీరాలకు సమీపంలోని సముద్ర జలాల్లోనూ కార్యకలాపాలను విస్తరించాలన్నది ఇరాన్ వ్యూహంగా కనిపిస్తోంది. గత 48 గంటల్లో ట్యాంకర్లతో సహా వాణిజ్య నౌకలకు సంబంధించి కనీసం ఐదు ఘటనలు నమోదయ్యాయి. వీటిలో డ్రోన్ దాడులు కూడా ఉన్నట్లు సమాచారం. తమ ఆంక్షలను ఉల్లంఘించే నౌకలకు హార్ముజ్ మార్గాన్ని పూర్తిగా మూసివేస్తామని ఇరాన్ అధికారులు హెచ్చరిస్తున్నారు. చమురు ధరలను తగ్గించేందుకు అమెరికా, దాని మిత్రదేశాలు చేసే ప్రయత్నాలను అడ్డుకుంటామని పేర్కొంటున్నారు. హార్ముజ్ వద్ద వాణిజ్య నౌకలకు ముప్పు తీవ్రంగానే ఉందని జాయింట్ మారిటైమ్ ఇన్ఫర్మేషన్ సెంటర్ కూడా హెచ్చరించింది.

## దాడులు చేయాలా? ఆగాలా?

ఇరాన్‌పై మళ్లీ సైనిక చర్య చేపట్టే అంశంపై ట్రంప్, నెతన్యాహు చర్చించినట్లు ఆక్సియోస్ కథనం వెల్లడించింది. ఇరాన్ అణు కార్యక్రమాన్ని పునరుద్ధరించే ప్రయత్నాల్లో భాగంగా 'పికాక్స్ మౌంటెన్' ప్రాంతాన్ని యురేనియం శుద్ధి కేంద్రంగా ఉపయోగించే అవకాశం ఉందని ఇజ్రాయెల్ ఆందోళన వ్యక్తం చేసినట్లు సమాచారం. అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్‌సెత్, సెంట్రల్ కమాండ్ నాయకత్వం సైనిక చర్యకు మద్దతిస్తున్నట్లు కథనం పేర్కొంది. అయితే ట్రంప్ సలహాదారుల్లో ఎక్కువమంది ఆర్థిక ఆంక్షలు, ఇతర ఒత్తిడి మార్గాలకే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. దాడులపై ట్రంప్ తుది నిర్ణయం తీసుకోలేదని, నవంబర్ 3న జరిగే మధ్యంతర ఎన్నికలకు ముందు ఇరాన్‌పై దాడి చేయబోమని ఆయన




ప్రకటించినట్లు వైట్‌హౌస్ తెలిపింది. ట్రంప్, నెతన్యాహు మళ్లీ యుద్ధం ప్రారంభించే అంశంపై చర్చించారన్న వార్తలను వైట్‌హౌస్ అధికారి ఖండించారు. ఇరువురు నేతల మధ్య క్రమం తప్పకుండా సంప్రదింపులు జరుగుతాయని నెతన్యాహు కార్యాలయం పేర్కొంది.

## ఎన్నికలే అసలు లెక్కా?

ఇజ్రాయెల్‌లో అక్టోబర్ 27న, అమెరికాలో నవంబర్ 3న ఎన్నికలు జరగనున్నాయి. ఇరాన్‌పై మళ్లీ దాడులు చేస్తే నెతన్యాహుకు రాజకీయంగా ప్రయోజనం కలగవచ్చన్న అంచనాలున్నా, ఇరాన్ ప్రతిదాడులతో ఎన్నికలు వాయిదా పడే ప్రమాదం ఉందన్న ఆందోళన కూడా ఉంది. అమెరికాలో యుద్ధం కారణంగా చమురు ధరలు పెరిగితే ట్రంప్ రిపబ్లికన్లకు ఎన్నికల్లో నష్టం వాటిల్లవచ్చు. అందుకే సైనిక చర్యపై ఆయన ఆచితూచి వ్యవహరిస్తున్నట్లు విశ్లేషణలు చెబుతున్నాయి. అమెరికా ఇరాన్ ఓడరేవులపై నౌకాదళ దిగ్బంధనాన్ని కొనసాగిస్తూ ఆర్థిక ఆంక్షలను కఠినతరం చేస్తోంది. హార్ముజ్ వద్ద ఇరాన్ కొత్త వ్యూహాలు, అమెరికా--ఇజ్రాయెల్ సైనిక సన్నద్ధత మధ్య ట్రంప్ తీసుకునే నిర్ణయం యుద్ధ భవిష్యత్తుతో పాటు ప్రపంచ చమురు ధరలు, ఎన్నికల రాజకీయాలపైనా ప్రభావం చూపనుంది.

# సీఎంఆర్ఎఫ్ తో పేదల ఆరోగ్యానికి భద్రత

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
### 70 మందికి రూ.31.43 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
### 28 నెలల్లో 1,461 మందికి రూ.15.75 కోట్ల సాయం: మంత్రి సవిత





శ్రీ సత్య సాయి/పెనుకొండ. మహి న్యూస్ అక్టోబర్ 14: పేద, మధ్యతరగతి కుటుంబాల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా కల్పించడమే ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ప్రధాన ఉద్దేశమని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం 70 మంది లబ్ధిదారులకు రూ.31,43,227 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, పెనుకొండ నియోజకవర్గ పరిధిలో గడిచిన 28 నెలల్లో 1,461 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మొత్తం రూ.15 కోట్ల 75 లక్షల ఆర్థిక సహాయం అందించినట్లు వెల్లడించారు. అర్హత కలిగిన పేదలకు పార్టీలకతీతంగా సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమానికి, ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యంగా పేద మధ్యతరగతి కుటుంబాల ఆరోగ్య భద్రతకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సాయం ఎంతో మేలు చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. త్వరలో నూతన పెన్షన్లు అందజేయడంతో పాటు పేదలకు గృహ వసతి కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. పేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవడంతో పాటు, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం వివిధ సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి సవిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకు,లు కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు...



## అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాల దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ




అనంతపురం, అక్టోబర్ 14: (మహి న్యూస్): అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాల దినోత్సవాన్ని పురస్కరించుకుని అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

# రీసర్వే పనులను వేగవంతం చేయాలి

### గ్రౌండ్ ట్రూథింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలి
### ఎర్రగంటపల్లి, బొందలదిన్నె గ్రామాల్లో జాయింట్ కలెక్టర్ పర్యటన





అనంతపురం, అక్టోబర్ 14: (మహి న్యూస్): రీసర్వే పనులను వేగవంతం చేసి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం తాడిపత్రి మండలంలోని ఎర్రగంటపల్లి, బొందలదిన్నె గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఎర్రగంటపల్లి గ్రామంలో రీసర్వే కింద చేపడుతున్న గ్రౌండ్ ట్రూథింగ్ పనులను పరిశీలించారు. పనులపై ప్రత్యేక దృష్టి సారించి వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రీసర్వే పనుల పురోగతిని సమీక్షించి పలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం బొందలదిన్నె గ్రామంలో పెట్రోల్ బంకు ఎన్ఓసీకి సంబంధించి తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్వే ఏడీ కనకప్రసాద్, తాడిపత్రి తహసీల్దార్ కిషోర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# గర్భం నుంచే లింగ వివక్షను నిర్మూలించాలి

### ఆడ శిశువుల భ్రూణహత్యలను అరికట్టాలి
### లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
### కిశోర బాలికలకు విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహించాలి



అనంతపురం, అక్టోబర్ 14: (మహి న్యూస్): గర్భం నుంచే లింగ వివక్షను నిర్మూలించి, ఆడ శిశువుల భ్రూణహత్యలను అరికట్టాలని అనంతపురం సబ్ డివిజన్ లింగ నిర్ధారణ నిషేధ కమిటీ తీర్మానించింది. బుధవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ ప్రేమంత్ కుమార్ అధ్యక్షతన కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లింగ నిర్ధారణకు సహకరిస్తున్న స్కానింగ్ కేంద్రాలను గుర్తించి, లింగ నిర్ధారణ నిషేధ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు సూచించారు. ఆడపిల్లల ప్రాముఖ్యతను తెలియజేస్తూ కిశోర బాలికలకు విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. సమావేశంలో కొత్త స్కానింగ్ కేంద్రాలకు అనుమతులు మంజూరు చేశారు. ఈ సమావేశంలో టీకాల అధికారి ప్రసన్న భారతి, శిశు వైద్య నిపుణులు రవికుమార్, వైద్య నిపుణులు డాక్టర్ నిసార్ బేగం, పాథాలజిస్ట్ భవాని, సబ్ ఇన్‌స్పెక్టర్ త్రిలోకనాథ్, ఆర్డీటీ హెల్త్ డైరెక్టర్ దుర్గేష్, హెడ్స్ సంస్థ ప్రతినిధి టి. శ్రావ్య, రెడ్స్ వ్యవస్థాపకురాలు భానుజా, రేడియాలజిస్ట్ చల్లా రాజేందర్ నాయుడు, సీడీపీఓ లలిత, డిప్యూటీ ఆరోగ్య విద్యాధికారి వేణుగోపాల్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయ సహాయకుడు శ్రీకాంత్ రెడ్డి, లీగల్ అడ్వైజర్లు సంధ్యారాణి, ఆశారాణి తదితరులు పాల్గొన్నారు.




# పెన్షనర్ల సంక్షేమానికి ప్రాధాన్యం

### పెన్షన్, జీపీఎఫ్ సమస్యలను సత్వరమే పరిష్కరించాలి
### క్షేత్రస్థాయిలో పెన్షన్, జీపీఎఫ్ అదాలత్ నిర్వహణ
### రెండో రోజు కూడా కొనసాగనున్న కార్యక్రమం









అనంతపురం, అక్టోబర్ 14: (మహి న్యూస్): ప్రభుత్వ ఉద్యోగులుగా విశేష సేవలందించి పదవీ విరమణ చేసిన పెన్షనర్ల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో ఉమ్మడి జిల్లా పెన్షన్, జీపీఎఫ్ అదాలత్ మొదటి రోజు కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (అకౌంట్స్ అండ్ ఎంటైటిల్మెంట్స్) శాంతి ప్రియ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఓ. ఆనంద్, సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ ఎస్. కుశల్ కార్తిక్, డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ ఆశ్రిత నౌపాడ, ట్రెజరీ అధికారులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, పెన్షనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి సేవలందించిన ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడం ప్రతి శాఖ బాధ్యతని పేర్కొన్నారు. పెన్షనర్ల సేవలను గుర్తించి, వారి సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం కూడా కృషి చేస్తుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తగ్గించవచ్చని అన్నారు. ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ శాంతి ప్రియ మాట్లాడుతూ ఉద్యోగులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించడమే అదాలత్ లక్ష్యమని తెలిపారు. పదవీ విరమణ అనంతరం పెన్షన్ పొందడం ఉద్యోగుల హక్కు అని, వారికి రావాల్సిన ప్రయోజనాలను సక్రమంగా అందించడం తమ బాధ్యతని స్పష్టం చేశారు. అనంతరం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పెన్షన్, జీపీఎఫ్‌కు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రెండో రోజు కార్యక్రమం కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని ఉద్యోగులు, పెన్షనర్లు హాజరై తమ సమస్యల పరిష్కారానికి అవసరమైన మార్గదర్శకాలు పొందాలని సూచించారు.

# ఈనెల 15న కూడా పెన్షన్, జీపీఎఫ్ అదాలత్

### అనంతపురం రెవెన్యూ భవన్‌లో నిర్వహణ
### పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సమావేశం
### ఉద్యోగులు, పెన్షనర్లు, డీడీవోలు, పీఎస్ఏలకు ఆహ్వానం

అనంతపురం, అక్టోబర్ 14: (మహి న్యూస్): పెన్షనర్లు, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఈనెల 15న కూడా పెన్షన్, జీపీఎఫ్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ట్రెజరీ శాఖ డీడీ రమణయ్య తెలిపారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో జరిగే ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈనెల 14న రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రాసెసింగ్ సిస్టమ్ (ఆర్‌బీపీఎస్), పెన్షన్ కేసులు, జీపీఎఫ్ కేసులను ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధానంపై డీడీవోలకు వర్క్‌షాప్ నిర్వహించినట్లు తెలిపారు. గురువారం కూడా పెన్షన్, జీపీఎఫ్‌కు సంబంధించిన సమస్యల పరిష్కారంపై సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పెన్షన్, జీపీఎఫ్, ఇతర పదవీ విరమణ ప్రయోజనాలకు సంబంధించి తక్షణ మార్గదర్శకత్వం అందించడం, ఫిర్యాదులను పరిష్కరించడం ఈ అదాలత్ ప్రధాన ఉద్దేశమని వివరించారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయంతో పాటు డిజిటల్ విధానాల ద్వారా పదవీ విరమణ ప్రయోజనాలను సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయ అధికారులు పెన్షనర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ అధికారులు (డీడీవోలు), పెన్షన్ మంజూరు అధికారులు (పీఎస్ఏలు)తో నేరుగా మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని వెల్లడించారు. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలకు చెందిన ఉద్యోగులు, పెన్షనర్లు, సంబంధిత అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని రమణయ్య విజ్ఞప్తి చేశారు.

# ప్రశాంత ఎన్నికలే లక్ష్యం

### సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా
### పటిష్ట బందోబస్తు, ట్రబుల్ మాంగర్స్ బైండోవర్
### కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లతో భద్రత



కర్నూలు, అక్టోబర్ 14: (మహి న్యూస్): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే లక్ష్యమని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. బుధవారం ఆలూరు సర్కిల్ పోలీసు అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమీక్ష నిర్వహించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. సమస్యాత్మక గ్రామాలను గుర్తించి, పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ట్రబుల్ మాంగర్స్‌ను బైండోవర్ చేయడంతో పాటు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# మిషన్ వాత్సల్య స్పాన్సర్‌షిప్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### విద్య, ఆరోగ్య రంగాల్లో ఉన్నత లక్ష్యాలను సాధించాలి
### బాల్యవివాహాలు జరిగితే 1098కు సమాచారం ఇవ్వాలి
### పథకం దుర్వినియోగం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి




ఆత్మకూరు, అక్టోబర్ 14:(మహి న్యూస్): : మిషన్ వాత్సల్య పథకం స్పాన్సర్‌షిప్ లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యాపరంగా ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా బాలల సంరక్షణ అధికారి స్వప్న ప్రియదర్శిని సూచించారు. ఐసీడీఎస్ ఆత్మకూరు ప్రాజెక్టు పరిధిలోని బండి ఆత్మకూరు, వెలుగోడు, ఆత్మకూరు మండలాల లబ్ధిదారులతో ఆత్మకూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సీడీపీఓ కోటేశ్వరమ్మ అధ్యక్షతన ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వప్న ప్రియదర్శిని మాట్లాడుతూ మిషన్ వాత్సల్య స్పాన్సర్‌షిప్ పథకం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త పథకమని తెలిపారు. సీడీపీఓ కోటేశ్వరమ్మ మాట్లాడుతూ బాలికలు చదువుతో పాటు ఇతర రంగాల్లోనూ రాణించాలని, బాల్యవివాహాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. సంరక్షణ అధికారి దర్గయ్య మాట్లాడుతూ తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు, తల్లిదండ్రులు లేదా పిల్లలు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న కుటుంబాలకు ఈ పథకం ఉపయోగకరమని తెలిపారు. లబ్ధిదారులు పథకాన్ని దుర్వినియోగం చేయకుండా తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ పథకం ద్వారా విద్య, ఆరోగ్య పరంగా ఎంతో ప్రయోజనం కలుగుతోందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మూడు మండలాల ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, చైల్డ్ హెల్ప్‌లైన్ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నంద్యాలలో సబ్సిడీ బియ్యం విక్రయ కేంద్రాలు ప్రారంభం

### ధరల నియంత్రణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
### ధరణి బ్రాండ్‌తో కిలో బీపీటీ సన్న బియ్యం రూ.49,
### కేఎన్ఎం/ఆర్ఎన్ఆర్ బియ్యం రూ.50కు విక్రయం
### రైస్ కార్డు, ఆధార్ కార్డు ఉన్న కుటుంబాలకు ప్రయోజనం




నంద్యాల, అక్టోబర్ 14: (మహి న్యూస్): బహిరంగ మార్కెట్‌లో సన్న బియ్యం ధరలు పెరిగిన నేపథ్యంలో సామాన్య, పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తక్కువ ధరకే నాణ్యమైన బియ్యాన్ని అందిస్తోంది. పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో మార్కెట్ ఇంటర్వెన్షన్ కార్యక్రమం ద్వారా ప్రత్యేక బియ్యం విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనంజయ్ తెలిపారు. నంద్యాల పట్టణంలోని శ్రీనివాస నగర్ రైతుబజార్, నూనెపల్లిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో ప్రత్యేక బియ్యం కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల్లో ధరణి బ్రాండ్ పేరుతో బీపీటీ సన్న బియ్యం కిలో రూ.49కు, కేఎన్ఎం/ఆర్ఎన్ఆర్ రకం బియ్యం కిలో రూ.50కు విక్రయిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ వెల్లడించారు. ఒక్కో బస్తాలో 26 కిలోల బియ్యం అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ పథకం రైస్ కార్డు, ఆధార్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి వర్తిస్తుందని పేర్కొన్నారు. బియ్యం కొనుగోలు చేసే వినియోగదారులు తప్పనిసరిగా రైస్ కార్డు, ఆధార్ కార్డు తీసుకురావాలని సూచించారు. కొనుగోలు సమయంలో ఆధార్ నంబరును తెలియజేయాలని, ఒక ఆధార్ కార్డుపై నెలకు గరిష్ఠంగా 26 కిలోల బియ్యం మాత్రమే అందజేస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని తక్కువ ధరకు అందించడంతో పాటు బహిరంగ మార్కెట్‌లో ధరలను నియంత్రించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని జాయింట్ కలెక్టర్ తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు

### ఎన్నికల బందోబస్తు ఏర్పాట్లపై పోలీసు అధికారులకు దిశానిర్దేశం
### సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలి




ముందస్తు జాగ్రత్తలతో ఎన్నికలు సజావుగా నిర్వహించాలి: ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు, అక్టోబర్ 14: (మహి న్యూస్): రాబోయే మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆదోని మూడవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో మున్సిపల్ ఎన్నికల భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఎన్నికల బందోబస్తు ప్రణాళికను పరిశీలించి, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. బందోబస్తు విధుల్లో పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు. ఈ సమీక్షలో ఆదోని ఏఎస్పీ జయశర్మ, సీఐలు మధుసూధన్ రావు, చంద్రశేఖర్, నల్లప్ప, రాజశేఖర్ రెడ్డి, రామలింగమయ్య, మహమ్మద్ గౌస్ పాల్గొన్నారు.

# శ్రీశైలంలో దసరా మహోత్సవాలు

శ్రీశైలం, మహి న్యూస్, అక్టోబర్ 14 : దసరా మహోత్సవాలలో భాగంగా నాలగవరోజైన అక్టోబర్ 14 న ఉదయం అమ్మవారికి ప్రాత:కాల పూజలు, విశేషకుంకుమార్చనలు, నవావరణార్చనలు, జపానుష్ఠానాలు, పారాయణలు, సూర్య నమస్కారములు, చండీహోమం, పంచాక్షరి, భ్రామరి, బాలా జపానుష్ఠానములు, చండీపారాయణ, చతుర్వేద పారాయణలు, కుమారీపూజలు జరిపించబడ్డాయి. అదేవిధంగా రుద్రహోమం, రుద్రయాగాంగ జపములు, రుద్ర పారాయణలు జరిపించబడ్డాయి అదేవిధంగా ఈ సాయంకాలం జపములు, పారాయణలు, నవావరణార్చన, కుంకుమార్చన, చండీ హోమం జరిపించబడుతాయి. 14 అక్టోబర్ రాత్రి గం.9.00ల నుంచి అమ్మవారి ఆస్థాన సేవ, సువాసినీపూజలు గం.10.00గంటల నుండి కాళరాత్రిపూజ జరుగనున్నాయి.

## కుమారీ పూజ

దసరామహోత్సవాలలో భాగంగా ప్రతీరోజు కుమారీ పూజలు నిర్వహించడం జరుగుతోంది. కుమారీపూజలో రెండుసంవత్సరాల నుంచి పదిసంవత్సరాల వయస్సు ఉన్న బాలికలను పూలు, పండ్లు, నూతన వస్త్రాలను సమర్పించి పూజించడం జరుగుతోంది. కుమారీపూజ నవరాత్రి ఉత్సవాలలో ఒక ముఖ్యమైన సంప్రదాయం

## కూష్మాండదుర్గ అలంకారం

ఈ నవరాత్రి మహోత్సవాలలో చేయబడుతున్న నవదుర్గ అలంకారాలలో భాగంగా శ్రీ అమ్మవారి ఉత్సవమూర్తిని కూష్మాండదుర్గ స్వరూపంలో అలంకరింపజేయడం జరుగుతుంది. నవదుర్గలలో నాల్గవ రూపమైన ఈ దేవి ఎనిమిది భుజాలను కలిగి ఉంటుంది. అందుకే ఈమెను అష్టభుజాదేవి అని కూడా పిలుస్తారు. సృష్టి లేకుండా ఈ జగత్తంతా చీకటిమయంగా ఉన్నప్పుడు, ఈ కూష్మాండదుర్గ బ్రహ్మాండాన్ని సృష్టించింది. ఈ కారణంగా ఈమె సృష్టికి ఆది స్వరూపిణిగా కూడా కీర్తించబడుతోంది. కూష్మాండాదేవిని ఆరాధించడం వల్ల రోగాలన్నీ నివారించబడి, ఆరోగ్యం చేకూరుతుంది. ఇంకా ఆయువు, యశస్సు వృద్ధి చెందుతాయని కూడా చెప్పబడుతోంది.



## కైలాసవాహనసేవ

ఈ ఉత్సవాలలో శ్రీస్వామిఅమ్మవార్లకు నిర్వహిస్తున్న వాహనసేవలలో భాగంగా ఈ రోజు కైలాస వాహనసేవ జరిపించబడుతుంది. ఈ వాహనసేవలో శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరింపజేసి, కైలాసవాహనంపై వేంచేపు చేయించి పూజాదికాలు చేయబడుతాయి.

## వెబ్‌ల్యాండ్ అడంగల్‌లో భూమి యజమాని పేరు సవరణ



మాచర్ల అక్టోబర్ 14: (మహి న్యూస్) : మాచర్ల మండలం అమ్మాని జమ్మలమడక గ్రామానికి చెందిన గాదె లింగమ్మ, తండ్రి పెద్ద వెంకటరెడ్డి, తనకు మాచర్ల గ్రామ సర్వే నంబర్ 74-దీలో 0.2550 సెంట్ల వ్యవసాయ భూమి ఉన్నట్లు పేర్కొంటూ, సదరు భూమికి సంబంధించిన వెబ్‌ల్యాండ్ అడంగల్‌లో గాదె చిన్న వెంకటరెడ్డి పేరు తప్పుగా నమోదైందని తహశీల్దార్ కిరణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై తహశీల్దార్ కిరణ్ కుమార్ ఆర్‌ఓఆర్ (=ా=) విచారణ నిర్వహించి, సదరు భూమిని సర్వే చేయించారు. విచారణ అనంతరం వెబ్‌ల్యాండ్ అడంగల్‌లో గాదె లింగమ్మ పేరును నమోదు చేసి, అడంగల్ కాపీని ఆమె భర్త దుర్గెంపూడి చైతన్యకు అందజేశారు.

## అర్హులైన ఉపాధ్యాయులందరినీ ఓటర్లుగా నమోదు చేయాలి

### ఓటరు జాబితాల రూపకల్పనలో పొరపాట్లకు తావివ్వొద్దు

### అర్హతలు, నమోదు నిబంధనలపై విస్తృత ప్రచారం చేయాలి

### నవంబర్ 25న ముసాయిదా, డిసెంబర్ 30న తుది ఓటరు జాబితా విడుదల

గుంటూరు, అక్టోబర్ 14: (మహి న్యూస్): ఉమ్మడి కృష్ణా--గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి అర్హులైన ఉపాధ్యాయులందరినీ ఓటర్లుగా నమోదు చేయాలని గుంటూరు జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి అధికారులను ఆదేశించారు. బుధవారం ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల రెవెన్యూ అధికారులు, ఎంపీడీవోలు, ఎంఈఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓటరు జాబితాల తయారీపై సమీక్షించారు. ఎలక్టోరల్ రోల్స్ రూపకల్పనలో ఎలాంటి పొరపాట్లు, ఫిర్యాదులకు అవకాశం లేకుండా పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఉన్నత పాఠశాలలు, ఆపై స్థాయి విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులు ఓటరుగా నమోదుకు అర్హులని తెలిపారు. నవంబర్ 1, 2026 నాటికి గత ఆరు సంవత్సరాల్లో కనీసం మూడేళ్ల బోధనా అనుభవం ఉండాలని, ఉమ్మడి కృష్ణా--గుంటూరు జిల్లాల్లో సాధారణ ఓటరుగా నమోదై ఉండాలని పేర్కొన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలకు ప్రభుత్వ గుర్తింపు తప్పనిసరని తెలిపారు. పార్ట్‌టైమ్ ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది అర్హులు కారని స్పష్టం చేశారు. ఓటరు నమోదు నిబంధనలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేసి, అర్హులైన ఉపాధ్యాయులెవరూ నమోదు ప్రక్రియకు దూరం కాకుండా చూడాలని అధికారులకు సూచించారు. కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థల్లో అర్హతలు, దరఖాస్తు విధానం, అవసరమైన పత్రాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని తెలిపారు. నవంబర్ 25, 2026న ముసాయిదా ఓటరు జాబితాను, డిసెంబర్ 30, 2026న తుది ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు ఖాజావలి వెల్లడించారు. నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

## ఆరోగ్యం పైన అవగాహన సదస్సు

### ఆయుర్వేద వైద్యంతో ఆరోగ్యం డాక్టర్ ఆర్ శ్రీనివాస్




రాజుపాలెం మండల అక్టోబర్ 14: (మహి న్యూస్): ఈరోజు పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం కోటనెమలిపురి ఎస్సీ కాలనీలో పై అధికారుల శ్రీ రోణంకి గోపాలకృష్ణ గారు డైరెక్టర్ ఆయుష్ శాఖ, శ్రీ డాక్టర్ ఎం శేఖర్ రాజు ప్రాంతీయ ఉపాసంచాలకులు గార్ల ఆదేశానుసారం డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల పైన ఆరోగ్యం పైన అవగాహన సదస్సు మరియు వైద్య శిబిరం డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్యం పైన అందరూ అవగాహన కలిగి ఉండాలని వ్యక్తిగత పరిశు




భ్రత పరిసరాల పరిశుభ్రత వాటి ప్రాముఖ్యత గురించి తెలియపరచి దిన చర్య రుతు చర్య యొక్క ప్రాముఖ్యత తెలియపరిచి దీర్ఘ కాలిక వ్యాధులకు తరుణ వ్యాధులకు వృద్ధులకు స్త్రీలకు రక్త చాపము మధుమేహం కీళ్లవాతం ఉదరశుల స్త్రీల వ్యాధుల మొదలగు వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆయుష్ మందులను పంపిణీ చేయడం జరిగింది ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ లేని మందులను అవసరం ఉన్నవారు అందరూ మన కోట నెమలిపురి గ్రామంలోని ఆయుర్వేద ఆసుపత్రికి వచ్చి మందులను వాడుకోవాలని వారు వచ్చేటప్పుడు తప్పకుండా ఆధార్ కార్డు ఫోను కూడా తీసుకొని రావాలని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి ఛాయమ భారతమ్మ ఏసమ్మ కాలనీ పెద్దలు మరియు ఎస్ లక్ష్మినారాయణ కాంపౌండర్ పాల్గొన్నారు

## నాగార్జున విశ్వవిద్యాలయంలో

## ఈ నెల 19 నుంచి 23 వరకు ఏపీఎస్‌పీఎఫ్ స్పోర్ట్స్ మీట్

### రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు-2026కు ఏర్పాట్లు

### క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్‌తో పాటు అథ్లెటిక్స్ పోటీలు

### ప్రారంభ, ముగింపు కార్యక్రమాలకు హోంమంత్రి, డీజీపీకి ఆహ్వానం



అమరావతి, అక్టోబర్ 14: (మహి న్యూస్): ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఏపీఎస్‌పీఎఫ్) 35వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ నెల 19 నుంచి 23 వరకు గుంటూరులోని నాగార్జున విశ్వవిద్యాలయంలో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు విజయవాడ ఏపీఎస్‌పీఎఫ్ కమాండెంట్ ముద్దాడ శంకరరావు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఏపీఎస్‌పీఎఫ్ సిబ్బంది ఈ పోటీల్లో పాల్గొంటారని వెల్లడించారు. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, 100 మీటర్లు, 400 మీటర్ల పరుగు, 5 కిలోమీటర్ల పరుగు, హైజంప్, లాంగ్‌జంప్, షాట్‌పుట్ వంటి పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (సీఐఎస్ఎఫ్) తరహాలో 1991 నాటి చట్టం ద్వారా ఏర్పాటైన ఏపీఎస్‌పీఎఫ్ రాష్ట్ర హోంశాఖ పరిధిలో పనిచేసే సాయుధ దళమని తెలిపారు. రాష్ట్ర సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు, విమానాశ్రయాలు, తిరుమల తిరుపతి దేవస్థానం, సింహాచలం, అన్నవరం, విజయవాడ శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానాలతో పాటు బ్యాంకుల కరెన్సీ చెస్ట్‌లు, ఓఎన్‌జీసీ సంస్థలు, ఏపీ జెన్‌కో కేంద్రాలు, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు రక్షణ, భద్రత కల్పిస్తోందని వివరించారు. ఐదు రోజులపాటు జరిగే క్రీడా పోటీల ప్రారంభ, ముగింపు కార్యక్రమాలకు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాతో పాటు పోలీసు ఉన్నతాధికారులు, పలువురు ప్రముఖులను ఆహ్వానిస్తున్నట్లు కమాండెంట్ శంకరరావు తెలిపారు.

# బాలికల హక్కులు, భద్రత సమాజ సమష్టి బాధ్యత

### బాలికలకు విద్య, ఆరోగ్యం, గౌరవం, సమానత్వం హక్కులు

### బాల్యవివాహాలు, లైంగిక వేధింపులు, సైబర్ వేధింపులను అరికట్టాలి

### అర్హులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తాం




గుంటూరు, అక్టోబర్ 14: (మహి న్యూస్): బాలికల హక్కులను పరిరక్షించడం, వారికి భద్రత కల్పించడం కుటుంబం, సమాజం, ప్రభుత్వంతో పాటు ప్రతి ఒక్కరి సమష్టి బాధ్యత అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జియాఉద్దీన్ అన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ బి. సాయి కల్యాణ చక్రవర్తి ఆదేశాలతో బుధవారం గుంటూరులో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సయ్యద్ జియాఉద్దీన్ మాట్లాడుతూ బాలికలు చదువుకుంటే కుటుంబం అభివృద్ధి చెందుతుందని, బాలికల సాధికారతతో సమాజం ముందుకు సాగుతుందని తెలిపారు. బాలికలకు విద్య, ఆరోగ్యం, గౌరవం, భద్రత, సమానత్వం అనేవి బహుమతులు కావని, అవి వారి హక్కులని పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 సమానత్వ హక్కును, ఆర్టికల్ 15 లింగ వివక్షకు వ్యతిరేకమైన రక్షణను, ఆర్టికల్ 21 జీవించే హక్కును, ఆర్టికల్ 21-ఏ ఆరు నుంచి 14 సంవత్సరాల పిల్లలకు ఉచిత, నిర్బంధ విద్య హక్కును కల్పిస్తున్నాయని వివరించారు. బాలికలను అబ్బాయిలతో సమానంగా చూడాలని, వారి అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని, చదువును మధ్యలో ఆపించకుండా ప్రోత్సహించాలని సూచించారు. బాలికలు ఇళ్లు, పాఠశాలలు, ప్రయాణాలు, బహిరంగ ప్రదేశాలతో పాటు ఇంటర్నెట్, సామాజిక మాధ్యమాల్లోనూ సురక్షితంగా ఉండాలని తెలిపారు. బాల్యవివాహాలు, లైంగిక వేధింపులు, అక్రమ రవాణా, బాల కార్మికత్వం, లింగ వివక్ష, సైబర్ వేధింపులను అరికట్టేందుకు ప్రజల్లో అవగాహన పెంచాలని అన్నారు. పిల్లలు తమ సమస్యలను భయపడకుండా చెప్పగలిగే వాతావరణాన్ని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కల్పించాలని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అర్హులైన వారికి ఉచిత న్యాయ సహాయం, న్యాయ అవగాహన కార్యక్రమాలు అందిస్తున్నట్లు తెలిపారు. బాలికలపై వేధింపులు, బాల్యవివాహాల నిరోధం, బాలల హక్కుల ఉల్లంఘన, విద్య, రక్షణ, పునరావాసం వంటి అంశాల్లో సంబంధిత శాఖల సమన్వయంతో అవసరమైన న్యాయ సహాయం అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి విజయ్ కుమార్, ప్యానెల్ అడ్వకేట్ కట్ట కాళిదాసు బాలికల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, పోలీస్ శాఖ సిబ్బంది, వివిధ సంస్థల ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, ప్యానెల్ అడ్వకేట్లు, పారాలీగల్ వాలంటీర్లు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## మాచర్లలో ఎన్నికల కోడ్ అమలు.. రాజకీయ ఫ్లెక్సీలు, బ్యానర్ల తొలగింపు

### పార్క్ సెంటర్, బస్టాండ్, రింగ్ రోడ్డు సర్కిల్‌లో ప్రత్యేక చర్యలు

### రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు



మాచర్ల అక్టోబర్ 14: (మహి న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల నోటిఫికేషన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా మాచర్ల పురపాలక సంఘం పరిధిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణను దృష్టిలో ఉంచుకొని పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, బ్యానర్లను తొలగించడంతో పాటు, రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేస్తున్నారు. మాచర్ల మున్సిపల్ కమిషనర్ వేణుబాబు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయడం, ఎన్నికల సమయంలో అన్ని రాజకీయ పార్టీలకు సమాన అవకాశాలు కల్పించడం, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పట్టణంలో అవసరమైన చర్యలు తీసుకోవడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ముఖ్యంగా పట్టణంలోని పార్క్ సెంటర్, బస్టాండ్, రింగ్ రోడ్డు సర్కిల్ వంటి ప్రధాన కూడళ్లు, ప్రజలు ఎక్కువగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, బ్యానర్ల తొలగింపుపై అధికారులు దృష్టి సారించారు. అదేవిధంగా పట్టణంలోని ఇతర ప్రాంతాల్లో ఉన్న రాజకీయ పార్టీల ప్రచార ఫ్లెక్సీలు, బ్యానర్లను కూడా తొలగించే చర్యలు చేపడుతున్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిలో భాగంగా పట్టణంలో ఉన్న వివిధ రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఏ ఒక్క రాజకీయ పార్టీకి అనుకూలంగా ప్రచార వాతావరణం ఏర్పడకుండా, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి ఈ చర్యలు చేపడుతున్నారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలు చేయడం అత్యంత ముఖ్యమని అధికారులు పేర్కొంటున్నారు. ఎన్నికల సంఘం ఆదేశాలు, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పట్టణంలోని బహిరంగ ప్రదేశాల్లో రాజకీయ ప్రచారానికి సంబంధించిన ఫ్లెక్సీలు, బ్యానర్ల తొలగింపు ప్రక్రియను కొనసాగిస్తున్నారు. ఎన్నికల సమయంలో నిబంధనలు అందరికీ సమానంగా వర్తించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు రాజకీయ పార్టీలు, నాయకులు, ప్రజలు సహకరించాలని మున్సిపల్ అధికారులు సూచిస్తున్నారు. మాచర్ల పట్టణంలో ఎన్నికల నియమావళి అమలును పర్యవేక్షిస్తూ, నిబంధనలకు అనుగుణంగా అవసరమైన చర్యలను కొనసాగించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

## ఎన్నికల కమిషన్ సూచనల మేరకే విధులు నిర్వర్తించాలి

### ఆర్వోలు, ఏఆర్వోలు ఎన్నికల ప్రక్రియపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలి

### నామినేషన్ల స్వీకరణ, పరిశీలనలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

### అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల



పల్నాడు, అక్టోబర్ 14: (మహి న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులు (ఆర్వోలు), అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు (ఏఆర్వోలు) సమగ్ర అవగాహన కలిగి ఉండాలని జిల్లా



కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కృతిక శుక్ల సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నిబంధనల మేరకే విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. బుధవారం స్థానిక సంస్థల ఎన్నికల విధులకు నియమితులైన ఆర్వోలు, ఏఆర్వోలకు మాస్టర్ ట్రైనర్ల ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణ, విధివిధానాలు, నిబంధనలపై ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో జిల్లాలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఆర్వోల పాత్ర కీలకమని, విధుల్లో తప్పులు జరిగితే సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వెంటనే ఎన్నికల నియమావళి అమల్లోకి వస్తుందని, ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని, నిబంధనల ప్రకారం ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా వ్యవహరించాలని ఆదేశించారు. నామినేషన్ ప్రక్రియలో ఒత్తిళ్లు ఎదురైనా నిబంధనలకు అనుగుణంగానే పనిచేయాలని, సందేహాలుంటే ఉన్నతాధికారులను సంప్రదించాలన్నారు. నామినేషన్ల పరిశీలన, తిరస్కరణ సమయంలో అప్రమత్తంగా ఉండాలని, తిరస్కరణకు స్పష్టమైన కారణాలను నమోదు చేయాలని సూచించారు. తిరస్కరించిన నామినేషన్లపై కమిటీ విచారణ చేపడుతుందని తెలిపారు. నామినేషన్ కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్వోలు, ఏఆర్వోలు తమకు కేటాయించిన డివిజన్లలో ఓటర్ల జాబితాలు, రిజర్వేషన్ల కేటాయింపు, పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలను తనిఖీ చేసి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండేలా ఓటర్ల జాబితాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విధులకు నియమితులైన అధికారులు ఆర్వో హ్యాండ్‌బుక్, ఎన్నికల మార్గదర్శకాలు, అభ్యర్థుల హ్యాండ్‌బుక్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సంజన సింహ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బయోమెడికల్ వ్యర్థాల శుద్ధి కేంద్రంలో ఏపీపీసీబీ అధికారుల తనిఖీలు

### పర్యావరణ నిబంధనల అమలుపై సమీక్ష

### వ్యర్థాల సేకరణ నుంచి తుది పారవేత వరకు రికార్డులు నిర్వహించాలి

### శుద్ధి యంత్రాలు, కాలుష్య నియంత్రణ వ్యవస్థలను సమర్థవంతంగా నిర్వహించాలి

చినకాకాని, అక్టోబర్ 14: (మహి న్యూస్): గుంటూరు జిల్లా చినకాకానిలోని సామూహిక బయోమెడికల్ వ్యర్థాల శుద్ధి కేంద్రాన్ని






ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపీపీసీబీ) ఉన్నతాధికారులు తనిఖీ చేశారు. బోర్డు సభ్య కార్యదర్శి ఎస్. శ్రీశరవణన్ ఐఎఫ్ఎస్, చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ ఎం. రాజశేఖర్‌తో కలిసి కేంద్రం నిర్వహణ తీరును, పర్యావరణ నిబంధనల అమలును పరిశీలించారు. వైద్య ఆరోగ్య సంస్థల నుంచి సేకరించే బయోమెడికల్ వ్యర్థాల సేకరణ, రవాణా, శుద్ధి, తుది పారవేత ప్రక్రియలను సమీక్షించారు. వ్యర్థాల శుద్ధిలో ఉపయోగించే దహన యంత్రాలు, ఆవిరి ద్వారా క్రిమిరహితం చేసే ఆటోక్లేవింగ్ యంత్రాలు, ఇతర కాలుష్య నియంత్రణ వ్యవస్థల పనితీరును పరిశీలించారు. వ్యర్థాల పరిమాణం, శుద్ధి రికార్డులు, యంత్రాల నిర్వహణ, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్--2016 అమలును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సభ్య కార్యదర్శి కేంద్ర నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. బోర్డు జారీ చేసిన అనుమతుల్లో పేర్కొన్న షరతులను తప్పనిసరిగా పాటించాలని, శుద్ధి




యంత్రాలు, కాలుష్య నియంత్రణ వ్యవస్థలను నిరంతరం సమర్థవంతంగా పనిచేసేలా నిర్వహించాలని ఆదేశించారు. వైద్య వ్యర్థాలను నిబంధనల ప్రకారం వేరు చేయడం, సేకరించడం, రవాణా చేయడం, శుద్ధి చేయడం, సురక్షితంగా పారవేయడంలో నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు. వ్యర్థాల సేకరణ నుంచి తుది పారవేత వరకు పూర్తి వివరాలను నమోదు చేసి, వాటిని పర్యవేక్షించే వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. బయోమెడికల్ వ్యర్థాల సురక్షిత నిర్వహణ ప్రజారోగ్య పరిరక్షణకు, పర్యావరణ భద్రతకు కీలకమని ఏపీపీసీబీ పేర్కొంది. సంబంధిత నిబంధనలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ కేంద్రాలు పనిచేయాలని స్పష్టం చేసింది.

## మాధవుని తోపు దగ్గర ఆలయంలో నాలుగవ రోజు లలిత త్రిపుర సుందరి దేవి అలంకరణ



చిత్తూరు జిల్లా/ బంగారుపాళ్యం మహి న్యూస్ అక్టోబర్ 14: చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం మాధవుని తోపు దగ్గర గల ఆలయంలో నాలుగవ రోజు బుధవారం లలితా త్రిపుర సుందరీ దేవి అలంకరణతో భక్తులను కనువింపు చేసింది. భక్తులు తమ మొక్కుబడులను అమ్మవారి దగ్గర తీర్చుకున్నారు. తదుపరి ఉభయదారులుగా తిమ్మోజీపల్లి గ్రామానికి చెందిన విజయ్ కుమార్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు బంగారుపాళ్యం కు చెందిన కిషోర్ కుమార్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. స్వామివారు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. భక్తులకు మధ్యాహ్నం భోజన కార్యక్రమాలను ఉభయ దారులు చేపట్టారు. కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామస్తులు పాల్గొన్నారు.

## వెంకటగిరి, పుత్తూరు మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్ల పరిశీలన

### కౌంటింగ్, రిసెప్షన్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత

### అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశాలు

### స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు





వెంకటగిరి/పుత్తూరు, అక్టోబర్ 14: (మహి న్యూస్): వెంకటగిరి, పుత్తూరు మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు అధికారులను ఆదేశించారు. కౌంటింగ్, రిసెప్షన్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. బుధవారం తిరుపతి, శ్రీకాళహస్తి ఆర్డీఓలు రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డిలతో కలిసి ఆయన రెండు పట్టణాల్లోని డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు.





వెంకటగిరిలోని ఏపీఆర్ బాయ్స్ జూనియర్ కళాశాల, విశ్వోదయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. పుత్తూరులో ప్రభుత్వ ఎస్ఆర్ఎస్ డిగ్రీ కళాశాలలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్, సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలోని రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి, భద్రతా చర్యలు పటిష్ఠంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి, పుత్తూరు మున్సిపల్ కమిషనర్లు నాగేశ్వరరావు, కిరణ్, తహశీల్దార్లు వెంకటేశ్వర్, శిరీష, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఈపీఎఫ్ వేతన పరిమితి రూ.25 వేలకు పెంపు

### 2026 సెప్టెంబర్ 17 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త పరిమితి

### మరింతమంది ఉద్యోగులకు పీఎఫ్, పింఛను, బీమా రక్షణ

### అర్హులైన ఉద్యోగులను ఈపీఎఫ్‌వో పరిధిలో నమోదు చేయాలని సూచన

చిత్తూరు, అక్టోబర్ 14: (మహి న్యూస్): కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ఈపీఎఫ్‌వో తప్పనిసరి కవరేజీకి వర్తించే నెలవారీ వేతన పరిమితిని రూ.15 వేల నుంచి రూ.25 వేలకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసినట్లు రీజినల్ పీఎఫ్ కమిషనర్ తెలిపారు. ఈ సవరించిన పరిమితి 2026 సెప్టెంబర్ 17 నుంచి అమల్లోకి వచ్చిందని వెల్లడించారు. గతంలో నెలకు రూ.15 వేలకు మించి వేతనం పొందే కొత్త ఉద్యోగులు ఈపీఎఫ్‌వో పరిధిలోకి రాకపోవడంతో భవిష్యనిధి, పింఛను, సంబంధిత బీమా రక్షణ వంటి ప్రయోజనాలకు దూరమయ్యే పరిస్థితి ఉండేదని పేర్కొన్నారు. తాజాగా వేతన పరిమితిని రూ.25 వేలకు పెంచడంతో నిబంధనలకు అనుగుణంగా అర్హత కలిగిన మరింతమంది ఉద్యోగులకు సామాజిక భద్రతా ప్రయోజనాలు అందనున్నాయని తెలిపారు. యజమానులు సవరించిన వేతన పరిమితిని దృష్టిలో ఉంచుకుని ఉద్యోగుల రికార్డులను సమీక్షించాలని, అర్హులైన వారిని ఈపీఎఫ్‌వో పరిధిలో నమోదు చేయాలని సూచించారు. ఉద్యోగులు, యజమానులు కొత్త వేతన పరిమితిపై అవగాహన పెంచుకుని ఈపీఎఫ్‌వో నిబంధనలను పాటించాలని కోరారు.

## చిత్తూరు కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల ఎన్నికలపై పత్రికా సమావేశం



చిత్తూరు, అక్టోబర్ 14: (మహి న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లలో భాగంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కలెక్టరేట్‌లోని నాగార్జున ఐఏఎస్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ, ట్రైనీ కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలను జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ విడుదల చేసింది.

## ఓటరు జాబితా సవరణ గడువు పొడిగింపు

### క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారానికి అక్టోబర్ 22 వరకు అవకాశం

### అక్టోబర్ 30న తుది ఓటరు జాబితా ప్రచురణ



**గుంటూరు, అక్టోబర్ 14: (మహి న్యూస్): భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎస్ఐఆర్--2026 ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ గడువును పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ తెలిపారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వివరాలు వెల్లడించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారానికి గతంలో నిర్ణయించిన గడువును ఈ నెల 22వ తేదీ (అక్టోబర్ 22) వరకు పొడిగించినట్లు పేర్కొన్నారు. అర్హులైన పౌరులందరికీ అవకాశం కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియ పూర్తయిన అనంతరం, అవసరమైన సవరణలతో కూడిన తుది ఓటరు జాబితాను అక్టోబర్ 30న అధికారికంగా ప్రచురించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.**

## ప్రాంతీయ పెట్టుబడుల సదస్సు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

### అక్టోబర్ 26న శ్రీసిటీలోని క్రియ యూనివర్సిటీలో ప్రాంతీయ పెట్టుబడుల సదస్సు

### అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

### ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్

తిరుపతి, అక్టోబర్ 14: (మహి న్యూస్): శ్రీసిటీలోని క్రియ యూనివర్సిటీలో ఈ నెల 26న నిర్వహించనున్న ప్రాంతీయ పెట్టుబడుల సదస్సుకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లను



పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. సదస్సు నిర్వహణలో ఎలాంటి



ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి శాఖకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు సీఈఓ షన్మోహన్, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవి సన్నారెడ్డితో కలిసి కలెక్టర్ క్రియ యూనివర్సిటీలో ఏర్పాట్లను పరిశీలించి అధికారులతో సమీక్షించారు. సదస్సుకు హాజరయ్యే పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, ఇతర ప్రతినిధులకు అసౌకర్యం కలగకుండా వేదిక, సమావేశ మందిరాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, పార్కింగ్ వంటి సదుపాయాలను ముందుగానే సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, రూట్ మ్యాపింగ్‌పై పోలీసు, రవాణా శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, సదస్సు ప్రాంగణంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు సీఈఓ షన్మోహన్ మాట్లాడుతూ పరిశ్రమల శాఖ, పోలీసు, రెవెన్యూ, శ్రీసిటీ, ఏపీఐఐసీ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రతి శాఖ స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణకు అనుకూల వాతావరణాన్ని ప్రతిబింబించేలా ఏర్పాట్లు ఉండాలని




పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఆర్డీఓ దేవేంద్ర రెడ్డి, శ్రీసిటీ జనరల్ మేనేజర్ భగవాన్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయభరత్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ చంద్రశేఖర్, ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు అధికారులు, డీఆర్‌డీఏ అధికారి, శ్రీసిటీ డీఎస్పీ శ్రీనివాసులు, శ్రీసిటీ అధికారులు, సత్యవేడు, సూళ్లూరుపేట, వరదయ్యపాళెం, తడ మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## ఎస్వీ ఫార్మసీ కాలేజీలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం

### బాల్య వివాహాలు, టీనేజ్ గర్భధారణల నివారణపై అవగాహన

### బాలల హక్కులు, మహిళల భద్రత, మానవ అక్రమ రవాణాపై చైతన్యం

### పిల్లల అత్యవసర సహాయం కోసం 1098, 112 నంబర్లపై అవగాహన




చిత్తూరు, అక్టోబర్ 14: (మహి న్యూస్): జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆర్‌వీఎస్ నగర్‌లోని ఎస్వీ ఫార్మసీ కాలేజీలో అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి ఎం.ఎస్. భారతి విద్యార్థినీ విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. బాల్య



వివాహాలు, టీనేజ్ గర్భధారణల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, విద్యకు ఆటంకాలు, ఇతర దుష్పరిణామాలను వివరించారు. చట్టప్రకారం బాలికలకు 18 సంవత్సరాలు, బాలురకు 21 సంవత్సరాలు నిండకుండా వివాహాలు చేయడం నిషేధమని తెలిపారు. పిల్లలు చదువును కొనసాగించేలా కుటుంబాలు, సమాజం సహకరించాలని సూచించారు. యువతలో ఆత్మహత్యల నివారణపై మాట్లాడుతూ, పరీక్షల ఒత్తిడి, కుటుంబ సమస్యలు, ఒంటరితనం వంటి ఇబ్బందులు ఎదురైనప్పుడు స్నేహితులు, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులతో మాట్లాడాలని సూచించారు. అవసరమైనప్పుడు కౌన్సెలింగ్, ఇతర సహాయం తీసుకోవాలని తెలిపారు. మానవ అక్రమ రవాణాపై అవగాహన కల్పిస్తూ, పిల్లలను శ్రమ, లైంగిక దోపిడీ, బలవంతపు భిక్షాటన వంటి కార్యకలాపాలకు వినియోగించే ప్రమాదం



ఉందని హెచ్చరించారు. అపరిచితుల అనుమానాస్పద ఆఫర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అలాంటి ఘటనలు గుర్తిస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని చెప్పారు. పోక్సో చట్టం గురించి వివరిస్తూ, 18 ఏళ్లలోపు పిల్లలపై లైంగిక వేధింపులు తీవ్రమైన నేరమని తెలిపారు. సురక్షిత స్పర్శ, అసురక్షిత స్పర్శపై పిల్లలకు అవగాహన కల్పించాలని, వేధింపులకు గురైతే నమ్మకమైన వ్యక్తికి వెంటనే తెలియజేయాలని సూచించారు. ఆడపిల్లలకు విద్య, ఆరోగ్యం, భద్రతతో కూడిన వాతావరణం కల్పించడంలో కుటుంబాలు, పాఠశాలలు, సమాజం సమిష్టిగా బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. పిల్లలకు ఏదైనా ఆపద ఎదురైతే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు, అత్యవసర పరిస్థితుల్లో 112కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్యామ్ సుగుణ కుమారి, జిల్లా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ సుబ్రమణ్యం, ఎస్వీ ఫార్మసీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతీశ్వరి, డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఇందిరా, సీడబ్ల్యూసీ సభ్యుడు సురేష్, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ ప్రవీణ, జిల్లా ప్రొబేషన్ ఆఫీసర్ లక్ష్మీ ప్రసాద్, మెప్మా డీపీఎం జయంతి, రియల్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రామారావు, డీసీపీయూ, చైల్డ్ హెల్ప్‌లైన్, వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల విధులపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలి

### ఎన్నికల కమిషన్ సూచనలు, నిబంధనల మేరకే విధులు నిర్వర్తించాలి

### నామినేషన్ల స్వీకరణ, పరిశీలనలో పొరపాట్లకు తావివ్వకూడదు

### ఆర్వోలు, ఏఆర్వోలకు ప్రత్యేక శిక్షణలో కలెక్టర్ సుమిత్ కుమార్ దిశానిర్దేశం



చిత్తూరు, అక్టోబర్ 14: (మహి న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులు (ఆర్వోలు), అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు (ఏఆర్వోలు) సమగ్ర అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నిబంధనల ప్రకారమే విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. బుధవారం చిత్తూరు నగరపాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో మేయర్, వార్డు సభ్యుల ఎన్నికల విధులకు నియమితులైన ఆర్వోలు, ఏఆర్వోలకు మాస్టర్ ట్రైనర్లతో ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమని, విధుల్లో తప్పులు జరిగితే సంబంధిత ఆర్వోలే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వెంటనే ఎన్నికల నియమావళి అమల్లోకి వస్తుందని, అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని, నిబంధనల ప్రకారం ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. సందేహాలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలే తప్ప సొంత నిర్ణయాలు తీసుకోకూడదన్నారు. నామినేషన్ల పరిశీలన, తిరస్కరణ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, తిరస్కరణకు స్పష్టమైన కారణాలను నమోదు చేయాలని సూచించారు. తిరస్కరించిన నామినేషన్లపై కమిటీ విచారణ చేపడుతుందని తెలిపారు. చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలోని 60 వార్డులకు సంబంధించి 15 నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఆర్వోలు, ఏఆర్వోలు తమకు కేటాయించిన





డివిజన్లలో ఓటర్ల జాబితాలు, ఓటర్ల ప్రాతిపదికన రిజర్వేషన్ల కేటాయింపు, పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను గుర్తించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండేలా ఓటర్ల జాబితాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఆర్వో హ్యాండ్‌బుక్, ఎన్నికల మార్గదర్శకాలు, అభ్యర్థుల హ్యాండ్‌బుక్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎన్నికల అధికారి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, అసిస్టెంట్ కలెక్టర్ బి. వెంకటేష్, కమిషనర్ పి. నరసింహ ప్రసాద్, సహాయ కమిషనర్ ఎ. ప్రసాద్, డీఎల్‌డీఓ రవికుమార్, మేయర్ రిటర్నింగ్ అధికారి పుల్లారెడ్డి, సహాయ రిటర్నింగ్ అధికారి సునీల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## దేవరగట్టు బన్ని ఉత్సవాల నిర్వహణపై సమీక్ష సమావేశం

### ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్, ఎస్పీ సమీక్ష

### శ్రీ మాళ సహిత మల్లేశ్వరస్వామిని దర్శించుకున్న అధికారులు




హోళగుంద మండలం, దేవరగట్టు, అక్టోబర్ 14: (మహి న్యూస్): దేవరగట్టు బన్ని ఉత్సవాల నిర్వహణపై బుధవారం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉత్సవాల నిర్వహణకు సంబంధించి అధికారులతో చర్చించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ శ్రీ మాళ సహిత మల్లేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

## మనెకుర్తి పోలింగ్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ విక్రాంత్ పాటిల్

### భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల నిఘా, మౌలిక వసతుల పరిశీలన

### ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ జరిగేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశాలు

### ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు









ఆలూరు మండలం, మనెకుర్తి, అక్టోబర్ 14: (మహి న్యూస్): ఎన్నికల నేపథ్యంలో ఆలూరు మండలం మనెకుర్తి గ్రామంలోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల నిఘా, మౌలిక వసతులను పరిశీలించారు. ఓటర్లు స్వేచ్ఛగా, ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలో ఆదోని ఏఎస్పీ జయశర్మ ఐపీఎస్, పత్తికొండ డీఎస్పీ వంశీధర్ గౌడ్, సీఐలు మధుసూదన్ రావు, కేశవరెడ్డి, రవిశంకర్ రెడ్డి, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదోనిలో కల్లుబావి పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఎస్పీ విక్రాంత్ పాటిల్



### భద్రతా ఏర్పాట్ల పరిశీలన

### ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ జరిగేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశాలు

### ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు







ఆదోని, అక్టోబర్ 14: (మహి న్యూస్): మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ఆదోని పట్టణంలోని కల్లుబావి పురపాలక ఆదర్శ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాలను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఓటర్లు స్వేచ్ఛగా, ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలో ఆదోని ఏఎస్పీ జయశర్మ ఐపీఎస్, సీఐలు మధుసూదన్ రావు, కేశవరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో స్ట్రాంగ్ రూములను పరిశీలించిన ఎస్పీ విక్రాంత్ పాటిల్

### స్ట్రాంగ్ రూముల భద్రతా ఏర్పాట్లపై సమీక్ష

### పటిష్టమైన నిఘా, భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచన




ఆదోని, అక్టోబర్ 14: (మహి న్యూస్): ఎన్నికల నేపథ్యంలో బుధవారం ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని స్ట్రాంగ్ రూములను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్, ఆదోని మున్సిపల్ కమిషనర్ నయిం అహమ్మద్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూముల భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి, భద్రతా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదోని ఏఎస్పీ జయశర్మ ఐపీఎస్, మున్సిపల్ కమిషనర్ నయిం అహమ్మద్, సీఐలు మధుసూదన్ రావు, కేశవరెడ్డి, చంద్రశేఖర్, నల్లప్ప, రాజశేఖర్ రెడ్డి, రామలింగమయ్య, మహమ్మద్ గౌస్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గామాత నిమజ్జనానికి ముమ్మర ఏర్పాట్లు

### ఈ నెల 21న నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### అధికారులకు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశాలు



కర్నూలు, అక్టోబర్ 14: (మహి న్యూస్): దుర్గామాత విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లను ముమ్మరంగా చేపట్టి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను ఆదేశించారు. ఈ నెల 21న జరగనున్న నిమజ్జనాన్ని దృష్టిలో ఉంచుకుని బుధవారం తుంగభద్ర నది వద్ద సంకల్‌బాగ్‌లోని దుర్గామాత ఘాట్‌ను ఆయన పరిశీలించారు. ఘాట్ వద్ద గుర్రపు డెక్క తొలగింపు, పారిశుధ్య పనులను యుద్ధప్రాతిపదికన చేపడుతున్న సిబ్బందిని కమిషనర్ అభినందించారు. మెటల్ రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిమజ్జనం కోసం రెండు క్రేన్లను సిద్ధంగా ఉంచడంతో పాటు అదనంగా మరో క్రేన్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ దీపాలు, వేదిక, తాగునీటి సరఫరా వంటి సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



అనంతరం ధర్మపేట, నరసింహారెడ్డి నగర్, వెంకటరమణ కాలనీ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. పరిమళ నగర్‌లోని అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేశారు. వెంకటరమణ కాలనీలో విశాల్ మార్ట్ వెనుక ఉన్న జీటీఎస్ స్టేషన్‌ను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్ రమేష్ బాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహిద్దాం

### ఎన్నికల సిబ్బందికి ప్రత్యేక శిక్షణ

### విధుల్లో అశ్రద్ధ, అజాగ్రత్తకు తావివ్వకూడదు

### ఎన్నికల నిర్వహణపై అధికారులకు కమిషనర్ చల్లా ఓబులేసు సూచనలు



కర్నూలు, అక్టోబర్ 14: (మహి న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తూ, ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. ఎన్నికల విధుల్లో అశ్రద్ధ, అజాగ్రత్తకు ఏమాత్రం తావివ్వకూడదని స్పష్టం చేశారు. బుధవారం ఎస్‌బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సంస్థ సమావేశ భవనంలో రిటర్నింగ్ అధికారులు, మున్సిపల్ సిబ్బందికి శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సంబంధించి వార్డుల పునర్విభజన, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, మరమ్మతులు, రిజర్వేషన్లు, కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు తదితర ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో 68 వార్డులు ఉండగా, మొత్తం 4,79,861 మంది ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. వీరిలో 2,32,508 మంది పురుషులు, 2,47,295 మంది మహిళలు, 58 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నట్లు వివరించారు. ప్రతి నాలుగు వార్డులకు ఒక రిటర్నింగ్ అధికారిని నియమించి, ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మేయర్, కార్పొరేటర్ పదవులకు పోటీ చేసే అభ్యర్థులకు కనీస వయస్సు 21 ఏళ్లు ఉండాలని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియను చిత్రీకరించేందుకు వీడియో గ్రాఫర్లను నియమిస్తున్నట్లు, ఎన్నికల సామగ్రిని సిద్ధం చేసినట్లు తెలిపారు. రిటర్నింగ్ అధికారులు తమ లాగిన్ల ద్వారా సంబంధిత అధికారిక వెబ్‌సైట్‌లో ప్రతిరోజూ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన హ్యాండ్‌బుక్‌లను పూర్తిగా చదివి, నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో మరమ్మతు పనులను త్వరగా పూర్తి చేయాలని, సీసీ కెమెరాల ఏర్పాట్లు చేపడుతున్నట్లు వివరించారు. మేయర్, కార్పొరేటర్ అభ్యర్థులకు సంబంధించిన బ్యాలెట్ పత్రాలను ఓటర్లు ఒకే బ్యాలెట్ బాక్స్‌లో వేయాల్సి ఉంటుందని తెలిపారు. పోలింగ్ అనంతరం ప్రత్యేక బందోబస్తు మధ్య బ్యాలెట్ బాక్సులను తరలించేందుకు వాహనాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ఖర్చు పరిమితులను తప్పనిసరిగా పాటించాలని కమిషనర్ సూచించారు. మేయర్ అభ్యర్థి గరిష్ఠంగా రూ.25 లక్షలు, కార్పొరేటర్ అభ్యర్థి రూ.10 లక్షల వరకు ఖర్చు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల నోడల్ అధికారి, అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

### పోస్టర్లు, బ్యానర్లు, వాల్ పెయింటింగ్‌ల ఏర్పాటుపై నిషేధం

### ఎన్నికల నియమావళి, ప్రభుత్వ ఆస్తుల చట్టాల ప్రకారం చర్యలు

### హెచ్చరించిన అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, కమిషనర్ చల్లా ఓబులేసు



కర్నూలు, అక్టోబర్ 14: (మహి న్యూస్):: రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో కర్నూలు నగరంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తప్పవని అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు బుధవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఎన్నికలకు సంబంధించిన చట్టాలు, నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నగరంలోని కూడళ్లు, డివైడర్లు, స్తంభాలు, ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు, గోడలు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో పోస్టర్లు, బ్యానర్లు ఏర్పాటు చేయడం, వాల్ పెయింటింగ్‌లు వేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఎన్నికల ప్రవర్తనా నియమావళితో పాటు ప్రభుత్వ ఆస్తుల రూపవికృత నిరోధక చట్ట నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాజకీయ పార్టీలు, పోటీ చేసే అభ్యర్థులు ప్రచార బ్యానర్లు ఏర్పాటు చేయాలంటే ముందుగా నగరపాలక సంస్థ నుంచి అనుమతి తీసుకోవాలని సూచించారు. గుర్తింపు పొందిన ప్రకటన సంస్థలు నగరపాలక సంస్థ అనుమతితో ఏర్పాటు చేసిన హోర్డింగులపైనే నిబంధనలకు అనుగుణంగా ప్రకటనలు ఏర్పాటు చేసుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, నిబంధనలకు అనుగుణంగా జరిగేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజలు సహకరించాలని చల్లా ఓబులేసు కోరారు.

## వీబీజీ రామ్ జీ పథకం కింద శ్రామికులకు విస్తృతంగా ఉపాధి కల్పించాలి

### ప్రతి గ్రామంలో అర్హులైన కూలీలకు పని కల్పించాలి

### నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనులు కల్పించాలని అధికారులకు ఆదేశాలు

### ఇళ్లు లేని పేదలకు దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి



కర్నూలు, అక్టోబర్ 14: (మహి న్యూస్): వీబీజీ రామ్ జీ పథకం కింద చేపట్టిన పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేయడంతో పాటు, శ్రామికులకు విస్తృతంగా ఉపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి డ్వామా పీడీని ఆదేశించారు. బుధవారం గూడూరు మండలం కె. నాగలాపురం గ్రామంలో జలధార--జలహారతి 2.0 కింద చేపడుతున్న నీటి సంరక్షణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అర్హులైన శ్రామికులకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గత వారం 80 నుంచి 90 మంది వరకు కూలీలు పనులకు హాజరుకాగా, ప్రస్తుతం 110 మంది లక్ష్యానికి గాను 60 మంది మాత్రమే వస్తున్నారని తెలిపారు. ఉపాధి హామీ పనుల ప్రాధాన్యతను శ్రామికులకు వివరించి, పనులకు హాజరయ్యేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో వీబీజీ రామ్ జీ పథకం కింద అర్హులైన శ్రామికులకు పని కల్పించాలని, నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అనంతరం శ్రామికులతో మాట్లాడిన కలెక్టర్ వారానికి ఎన్ని రోజులు పని లభిస్తోంది, వేతనాలు సక్రమంగా అందుతున్నాయా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అర్హులకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందుతున్నాయా అని ఆరా తీశారు. ఇళ్లు లేని అర్హులైన పేద కుటుంబాలను గుర్తించి, గృహ నిర్మాణ పథకం కింద దరఖాస్తులు స్వీకరించేందుకు మూడు రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని హౌసింగ్ పీడీని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ నరసింహా రెడ్డి, డ్వామా ఏపీడీ పద్మ తదితరులు పాల్గొన్నారు.



## దేవరగట్టు బన్ని ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

### 30 పడకల వైద్య సదుపాయం, 8 అంబులెన్సులతో అత్యవసర సేవలు

### 110 వీడియో కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ

### శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు





కర్నూలు, అక్టోబర్ 14: (మహి న్యూస్): హోళగుంద మండలం దేవరగట్టు బన్ని ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశించారు. సుమారు 3 నుంచి 5 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో భద్రత, వైద్య సేవలు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, రహదారులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గతంలో 20 పడకలుగా ఉన్న వైద్య సదుపాయాన్ని 30 పడకలకు పెంచాలని, 8 అంబులెన్సులు, రెండు అగ్నిమాపక యంత్రాలను సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. ఉత్సవ ప్రాంతంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, 110 వీడియో కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. భక్తులు కర్రలు తీసుకురావద్దని, మద్యం సేవించకూడదని, ఎలాంటి దాడులకు పాల్పడకుండా ప్రశాంతంగా ఉత్సవాల్లో పాల్గొనాలని సూచించారు. హింసాత్మక ఘటనలకు పాల్పడితే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. అనంతరం కలెక్టర్, ఎస్పీ శ్రీ మాళ మల్లేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.







## యాపర్లపాడులో వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి రూ.40 లక్షలు మంజూరు

### శ్రీవాణి ట్రస్టు ద్వారా నిధుల కేటాయింపు

### నూతన ఆలయ నిర్మాణానికి భూమిపూజ



కల్లూరు మండలం, యాపర్లపాడు, అక్టోబర్ 14: (మహి న్యూస్): కల్లూరు మండలం యాపర్లపాడు గ్రామంలో శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ నిర్మాణానికి శ్రీవాణి ట్రస్టు ద్వారా రూ.40 లక్షలు మంజూరయ్యాయి. గౌరవ పాణ్యం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి ఆదేశాల మేరకు నిధులు మంజూరు కాగా, నూతన ఆలయ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణానికి భూమి ఇచ్చిన పి.వి. రమణ, ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటరమణ, శివారెడ్డి, ఎం. వెంకటేశ్వర రెడ్డి, వెంకటేశ్వర్లు, మహేశ్వర్ రెడ్డి, పెద్ద సోమన్న, పెద్ద గుడిసె వెంకటేశ్వర్లు, వడ్డే గోవిందు, కృష్ణ, రాముడు, రోశన్న, ఎన్. శివన్న, ఎం. గోవిందుతో పాటు గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.



## ఈవీఎం గోదాముల భద్రతలో అలసత్వానికి తావులేదు

### ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలి

### సీసీటీవీ కెమెరాలు, సీల్స్, అగ్నిమాపక పరికరాల తనిఖీ

### అధికారులకు కలెక్టర్ రాజకుమారి గణియా ఆదేశాలు



నంద్యాల, అక్టోబర్ 14: (మహి న్యూస్): ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎంల) భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. ప్రతి నెల నిర్వహించే తనిఖీల్లో భాగంగా బుధవారం నంద్యాల పట్టణంలోని టెక్కే మార్కెట్ యార్డ్‌లో ఉన్న ఈవీఎం గోదాములను కలెక్టర్ పరిశీలించారు. గోదాముల తాళాలు, సీల్స్, సీసీటీవీ కెమెరాల పనితీరు, అగ్నిమాపక పరికరాలు, ఇతర భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. పోలీసు లాగ్‌బుక్‌ను పరిశీలించి విధుల నిర్వహణ వివరాలను తెలుసుకున్నారు. సీసీటీవీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూడాలని, అగ్నిమాపక పరికరాలను సిద్ధంగా ఉంచాలని, విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తూ లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో సబ్ కలెక్టర్ మనీషా, జిల్లా రెవెన్యూ అధికారి డి. రామునాయక్, తహసీల్దార్ సత్య శ్రీనివాసులు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంత ఎన్నికలే లక్ష్యం

### సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా

### పటిష్ట బందోబస్తు, ట్రబుల్ మాంగర్స్ బైండోవర్

### కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లతో భద్రత





కర్నూలు, అక్టోబర్ 14: (మహి న్యూస్): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే లక్ష్యమని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. బుధవారం ఆలూరు సర్కిల్ పోలీసు అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమీక్ష నిర్వహించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. సమస్యాత్మక గ్రామాలను గుర్తించి, పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ట్రబుల్ మాంగర్స్‌ను బైండోవర్ చేయడంతో పాటు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# సేవా సంకల్ప ఉత్సవాల్లో మెగా వైద్య శిబిరం ప్రారంభం

## ఎర్రగుంట్లలో ప్రజలకు ఉచిత వైద్య సేవలు



కడప జిల్లా/ఎర్రగుంట్ల, మహి న్యూస్ అక్టోబర్ 14: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాప్రస్థాన పరిపాలన ప్రస్థానాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప ఉత్సవాల్లో భాగంగా ఎర్రగుంట్ల మున్సిపాలిటీ పరిధిలోని ముద్దనూరు రోడ్డులో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. దేవగుడి శంకర్‌రెడ్డి, సుబ్బరామిరెడ్డి స్మారక ధర్మ సంస్థ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరాన్ని కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి ప్రారంభించారు. ఈ శిబిరం ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో కొండాపురం మండల పార్టీ బాధ్యుడు శివనారాయణరెడ్డి, ఎర్రగుంట్ల మండల పార్టీ బాధ్యుడు మధుసూదన్‌రెడ్డి, వైద్యులు, మార్కెట్ యార్డు చైర్మన్ నాగరాజు, వైస్ చైర్మన్ జగదీశ్‌రెడ్డి, జాతీయ ప్రజాస్వామ్య కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వైవియూ తెలుగు శాఖ పరిశోధకులు చిట్టి రవీంద్ర కు డాక్టరేట్



కడప మహిన్యూస్ అక్టోబర్ 14: యోగి వేమన విశ్వవిద్యాలయం తెలుగు శాఖ స్కాలర్ చిట్టి రవీంద్ర కు వైవియూ పరిశోధన డిగ్రీ (పీహెచ్ డీ)అవార్డు ను ప్రకటించింది. విశ్వవిద్యాలయ తెలుగు ప్రొఫెసర్ జి. పార్వతి పర్యవేక్షణలో " ఒక దశాబ్దపు రాయలసీమ నవలలు – ఒక పరిశీలన(1971–1980) అనే అంశంపై పరిశోధన సిద్ధాంత గ్రంథాన్ని విశ్వవిద్యాలయనికి సమర్పించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి మార్గదర్శకంలో నియమితులైన సంబంధిత శాఖ నిపుణులు , వైవావోస్ కమిటీ పరిశోధకులు చిట్టి రవీంద్ర రాసిన సిద్ధాంత గ్రంధానికి డాక్టరేట్ పొందే అర్హత ఉన్నట్లు ప్రకటించారు. ఈ మేరకు విశ్వవిద్యాలయ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ లక్ష్మీ ప్రసాద్, పిహెచ్.డి.ని చిట్టి రవీంద్ర కి ప్రదానం చేస్తూ నోటిఫికేషన్ ను విడుదల చేశారు. కడప జిల్లా, వేంపల్లి మండలం, రాజీవ్ కాలనీ. చెందిన రవీంద్ర ఎంఏ తెలుగు వైవీయులోనే చదివారు. ఆ తర్వాత యుజిసి నెట్ రాసి జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ పొంది పీహెచ్డీ చేశారు. ఈయన రాసిన పరిశోధన పత్రాలు ప్రఖ్యాత జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. డాక్టరేట్ అందుకున్న సందర్భంగా చిట్టి రవీంద్ర ని , గైడ్ ప్రొఫెసర్ జి.పార్వతి ని వై వి యు వి.సి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్, ప్రిన్సిపల్ ఆచార్య టి.శ్రీనివాస్, రెక్టార్ ప్రొఫెసర్ ఏజీ దాము, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్సీ గంగిరెడ్డి,,తల్లిదండ్రులులి:– చిట్టె ఓబులేసు, చిట్టె ప్రభావతి. అధ్యాపకులు స్కాలర్లు అభినందించారు.



యోగి వేమన విశ్వవిద్యాలయం
YOGI VEMANA UNIVERSITY
Accredited by NAAC 'A' Grade with CGPA of 3.13/4.0 (2nd Cycle)
Vemanapuram, Kadapa - 516005, Andhra Pradesh, India.
Prof. T. Lakshmi Prasad, Ph.D., Controller of Examinations
EXAMINATION BRANCH
Office. 9703216198
yvuce2026@gmail.com

No.YVU/RDC/Ph.D./Telugu/CR/Notification/2026
Date: 12/10/2026

NOTIFICATION
AWARD OF RESEARCH DEGREE

It is hereby notified that on the recommendations of the Board of Examiners duly appointed to adjudicate the thesis and also on the recommendation of Viva Voce Committee in its meeting held On 08/10/2026, the Vice Chancellor has allowed to declare the following Research Scholar eligible for the award of Degree of DOCTOR OF PHILOSOPHY (Ph.D. Full-time) in the subject and faculty mentioned in the following table:-

| | |
|---|---|
| Name of the Candidate | CHITTI RAVEENDRA |
| Register No. | 1123120119 |
| Title of the Thesis | Oka Dashabdapu Rayalaseema Navalalu – Oka Parisheelana (1971 – 1980) |
| Department | TELUGU |
| Faculty | ARTS |
| Name of the Supervisor | Prof. G. Parvathi, Department of Telugu, Yogi Vemana University, Kadapa. |

// BY ORDER //

University Office
Date: 12/10/2026

CONTROLLER OF EXAMINATIONS
YOGI VEMANA UNIVERSITY
KADAPA 516005, A.P, INDIA.

Copy forwarded with complements to:
1) The Candidate through proper channel.
2) Copy to the P.A. to Vice-chancellor/Registrar, YV University, Kadapa.
3) Copy to the Principal, YVU College, YV University, Kadapa/ Principal, YSR Engineering College, Proddatur, YV University, Kadapa.
4) Copy to the Research Supervisor, Prof. G. Parvathi, Department of Telugu, Yogi Vemana University, Kadapa
5) Copy to the Chairman, Board of Studies in Telugu, YV University, Kadapa.
6) Copy to all Deans, YV University, Kadapa.
7) Copy to all Heads, YV University, Kadapa.
8) Copy to UGC section, YV University, Kadapa. Librarian, YV University, Kadapa.
9) Copy to the Secretary, University Grants Commission, Bahadurshah Zafar Marg, New Delhi.
10) Copy to the Secretary, Association of Indian Universities, Rouse Avenue, New Delhi.
11) Copy to all the Editors of News Dailies through PRO, YV University with a request to publish the contents of notification as NEWS ITEM.

# యనమల చింతలలో టీడీపీలోకి 15 కుటుంబాలు

## కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై చేరిక




కడప జిల్లా/కొండాపురం, మహి న్యూస్ అక్టోబర్ 14: వైఎస్సార్ కడప జిల్లా కొండాపురం మండలం యనమల చింతల గ్రామానికి చెందిన 15 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో కడప పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు భూపేష్ సుబ్బరామిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఓబులేసు, ఆశిత్తు, సైమన్, అంకిరెడ్డి, ఖలీల్ భాషా, శివ, నవీన్, గోపాల్, సుదర్శన్, నాగరాజు, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ మరింత బలోపేతం కావడానికి నాయకులు, కార్యకర్తలతో కలిసి కట్టుగా పనిచేస్తామని వెల్లడించారు.



# బాలికలకు సమాన అవకాశాలు కల్పించాలి

## బాల్యవివాహాలు, వేధింపుల నిర్మూలనపై అవగాహన అవసరం

## రిమ్స్ నర్సింగ్ కళాశాలలో అంతర్జాతీయ బాలికా దినోత్సవ అవగాహన కార్యక్రమం




కడప, అక్టోబర్ 14 (మహి న్యూస్): బాలికలకు రక్షణ, గౌరవం, సమాన అవకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ పేర్కొన్నారు. బాలికలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకొని, ఆత్మవిశ్వాసంతో విద్యను అభ్యసిస్తూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కడపలోని రిమ్స్ నర్సింగ్ కళాశాలలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి ఆదేశాల మేరకు, కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. రామ గోపాల్ సూచనలతో కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాలికల హక్కులు, విద్య ప్రాముఖ్యత, లింగ సమానత్వం, మహిళా సాధికారత, బాలికల రక్షణ వంటి అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. సమాజంలో బాలికల పట్ల వివక్షను రూపుమాపి, విద్యతో పాటు అన్ని రంగాల్లో వారికి సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. బాల్యవివాహాల నిర్మూలన, మహిళలు, బాలికలపై జరిగే వేధింపులను అరికట్టేందుకు అమలులో ఉన్న చట్టాలు, రాజ్యాంగం కల్పించిన హక్కులు, ఉచిత న్యాయ సహాయం పొందే విధానాలను వివరించారు. అన్యాయం, వివక్ష లేదా వేధింపులు ఎదురైనప్పుడు భయపడకుండా సంబంధిత అధికారులను ఆశ్రయించాలని సూచించారు. అవసరమైన న్యాయ సహాయం కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చని తెలిపారు.



### సహాయం కోసం ఈ నంబర్లను సంప్రదించండి

బాలికలు, మహిళలు తమకు ఎదురయ్యే సమస్యలపై సహాయం పొందేందుకు న్యాయ సేవల హెల్ప్‌లైన్ 15100, బాలల సహాయవాణి 1098, అత్యవసర పోలీసు సహాయం కోసం 112 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు. బాలికలకు భద్రమైన వాతావరణం కల్పించి, వారి సాధికారతకు సమాజంలోని ప్రతి ఒక్కరూ తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యురాలు రెడ్డి లీలల, వన్‌స్టాప్ కేంద్రం నిర్వాహకురాలు అశ్విని, న్యాయ సహాయ రక్షణ మండలి న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, కళాశాల విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఉచిత న్యాయసేవలు అందేలా కృషి చేయాలి

## ప్రజలకు న్యాయ హక్కులపై అవగాహన కల్పించాలి పారా లీగల్ వాలంటీర్లకు దిశానిర్దేశం చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి

కడప, అక్టోబర్ 14 (మహి న్యూస్): పేదలు, మహిళలు, బాలలు, వృద్ధులు, దివ్యాంగులు, అణగారిన వర్గాలకు చెందిన ప్రజలకు న్యాయ హక్కులపై అవగాహన కల్పించి, అర్హులైన వారికి ఉచిత న్యాయ సహాయం అందేలా పారా లీగల్ వాలంటీర్లు కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్ సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ,






అమరావతి ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. రామ గోపాల్ సూచనలతో బుధవారం కడపలోని న్యాయ సేవా సదన్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలకు చెందిన పారా లీగల్ వాలంటీర్లకు విధులు, ఉచిత న్యాయ సేవలు, మధ్యవర్తిత్వం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ, పారా లీగల్ వాలంటీర్లు న్యాయ సేవా సంస్థలకు, సామాన్య ప్రజలకు మధ్య వారధిగా పనిచేయాలని పేర్కొన్నారు. ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడం, వారి హక్కులు, బాధ్యతలను వివరించడం, న్యాయ సహాయం పొందే విధానాలను తెలియజేయడం వారి ప్రధాన బాధ్యతలని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, వెనుకబడిన వర్గాల్లో న్యాయ సేవలపై అవగాహన పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు.

### మధ్యవర్తిత్వంతో వివాదాలకు పరిష్కారం

కుటుంబ వివాదాలు, ఆస్తి తగాదాలు, రాజీకి అనుకూలమైన ఇతర సమస్యలను సంబంధిత పక్షాల పరస్పర అంగీకారంతో సామరస్యపూర్వకంగా పరిష్కరించుకునేందుకు మధ్యవర్తిత్వం ఎంతగానో ఉపయోగపడుతుందని కార్యదర్శి వివరించారు. మధ్యవర్తిత్వం ద్వారా సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు కుటుంబ, సామాజిక సంబంధాలను కాపాడుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందించడం, న్యాయ హక్కులపై అవగాహన పెంపొందించడం, మధ్యవర్తిత్వం ద్వారా వివాదాల పరిష్కారాన్ని ప్రోత్సహించడం వంటి లక్ష్యాల సాధనకు పారా లీగల్ వాలంటీర్లు, న్యాయవాదులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయ సహాయ రక్షణ మండలి న్యాయవాదులు, కడప జిల్లా అన్ని మండలాలకు చెందిన పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలఎన్నికల నిర్వహణకు సమగ్ర కార్యాచరణతో సిద్ధం కావాలి...!

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమాంతరంగా పట్టణ, ప్రాదేశిక, గ్రామ పంచాయతీ ఎన్నికలు అధికారులంతా సమన్వయంతో పనిచేయాలి

కడప, మహి న్యూస్ అక్టోబరు 14: జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమగ్ర కార్యాచరణతో సిద్ధం కావాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సభా భవన్‌లో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తోపాటు.. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన, జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జునుడు, అదనపు ఎస్పీ ప్రకాష్ బాబు, కేఎంసి కమిషనర్ భవానీ ప్రసాద్, డిప్యూటీ కలెక్టర్ శివరామిరెడ్డి, జెడ్పి సీఈవో సుబ్రమణ్యం, జిల్లా పంచాయతీ అధికారి రామచంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పరిమిత సమయంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలంటే ముందస్తు సన్నద్ధత, శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన కాలపరిమితికి అనుగుణంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పట్టణ స్థానిక సంస్థలు, మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు, గ్రామ పంచాయతీల ఎన్నికల ప్రక్రియలు వరుసగా, కొన్ని దశల్లో సమాంతరంగా కొనసాగనున్న నేపథ్యంలో ప్రతి అధికారి తన





విధులు, బాధ్యతలపై పూర్తి అవగాహనతో ఉండాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం తొలిదశలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు, రెండో దశలో మండల, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల ఎన్నికలు, మూడో దశలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల ప్రక్రియ డిసెంబరు 2వ తేదీ వరకు కొనసాగనున్న నేపథ్యంలో ప్రతి దశకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు.

### పట్టణ (మున్సిపల్) స్థానిక సంస్థల ఎన్నికలు...

పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా అక్టోబరు 14న రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటన, అక్టోబరు 16న ఎన్నికల అధికారి నోటీసు, నామినేషన్ల స్వీకరణ, అక్టోబరు 18న నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ, అక్టోబరు 19న నామినేషన్ల పరిశీలన, అక్టోబరు 21న నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీగా నిర్ణయించారు. అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించనున్నారు. అక్టోబరు 28న పోలింగ్, అక్టోబరు 30న ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన జరగనున్నాయి.

### మండల, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల ఎన్నికలు..

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా అక్టోబరు 19న నోటిఫికేషన్, అక్టోబరు 21న ఎన్నికల అధికారి నోటీసు జారీ, నామినేషన్ల స్వీకరణ చేయనున్నారు. అక్టోబరు 23న నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ, అక్టోబరు 24న నామినేషన్ల పరిశీలన చేపడతారు. తిరస్కరించిన నామినేషన్లపై అక్టోబరు 25, 26 తేదీల్లో అప్పీళ్లు స్వీకరించి పరిష్కరిస్తారు. అక్టోబరు 27న నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీగా నిర్ణయించారు. అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు. నవంబరు 3న పోలింగ్, నవంబరు 5న ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన జరుగుతాయి.

### మూడు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు..

గ్రామ పంచాయతీ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి విడత పోలింగ్ నవంబరు 26న, రెండో విడత నవంబరు 29న, మూడో విడత డిసెంబరు 2న జరగనుంది. జిల్లాలో ఏ ప్రాంతాలను ఏ విడతలో చేర్చాలనే అంశాన్ని సంబంధిత అధికారులతో చర్చించి త్వరలో ఖరారు చేస్తామని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల్లో వార్డు సభ్యులు, సర్పంచ్ పదవులకు సంబంధించి రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియను కూడా పూర్తి చేయాలని సూచించారు. ప్రత్యక్ష ఎన్నికల ప్రక్రియ పూర్తయిన అనంతరం సంబంధిత స్థానిక సంస్థల్లో పరోక్ష ఎన్నికలు నిర్వహించేందుకు ప్రత్యేక షెడ్యూల్ ప్రకారం చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు.

### ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలి...

పంచాయతీరాజ్, పురపాలక శాఖల పరిధిలో ఓటర్ల జాబితాల ఖరారు, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, వాటి ప్రకటన, వివిధ పదవులకు రిజర్వేషన్ల ఖరారు వంటి ముందస్తు ప్రక్రియలను పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీల వార్డులు, సర్పంచ్ పదవులకు సంబంధించిన రిజర్వేషన్లను కూడా ఖరారు చేయాలని సూచించారు. రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పరిషత్, జిల్లా పంచాయతీ అధికారులు, పోలీసు శాఖ అధికారులు ఎన్నికల విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా పోలీసు అధికారి సహా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఎన్నికలకు ముందు చేపట్టాల్సిన ఏర్పాట్లు, పోలింగ్ సమయంలో అనుసరించాల్సిన విధానాలు, ఎన్నికల అనంతరం పూర్తి చేయాల్సిన ప్రక్రియలపై అధికారులు స్పష్టమైన కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. ఎన్నికల సామగ్రి, బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ పెట్టెలు, పోలింగ్ సిబ్బంది నియామకం, రవాణా, భద్రత, సున్నితమైన పోలింగ్ కేంద్రాల గుర్తింపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావులేకుండా, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఎన్నికల విధులు కేటాయించిన ఆర్వోలు, ఈఆర్వోలు, ఏఏఆర్వోలు తదితర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాలు, భద్రతా చర్యలపై జిల్లా కలెక్టర్, ఎస్పీ సమీక్ష

కడప, మహి న్యూస్ అక్టోబర్ 14: వైఎస్ఆర్ కడప జిల్లాలో గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సభాభవన్ లో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఎన్నికల భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సామగ్రి, సిబ్బంది నియామకం, పోలీసు బందోబస్తు, ఎన్నికల సామగ్రి, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ తదితర అంశాలపై చర్చించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అన్ని ఏర్పాట్లు చేపట్టి, ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్, ఎస్పీ సూచించారు. వివిధ ఎన్నికలకు సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, తదుపరి కార్యాచరణను అధికారులు దృశ్య ప్రదర్శన ద్వారా వివరించారు. మున్సిపల్ కమిషనర్లు పట్టణ ఎన్నికల ఏర్పాట్లను, డీఎస్పీలు భద్రతా చర్యలను వివరించారు.

గ్రామ పంచాయతీ ఎన్నికలకు 11.70 లక్షల మంది ఓటర్లు..

జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు 11,70,375 మంది ఓటర్లు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. వీరిలో 5,74,609 మంది పురుషులు, 5,95,707 మంది మహిళలు, 59 మంది ఇతరులు ఉన్నారు. సామాజిక వర్గాల వారీగా ఎస్టీలు 28,581 మంది, ఎస్సీలు 2,18,487 మంది, బీసీలు 4,97,414 మంది, ఓసీ, ఇతర వర్గాలకు చెందిన వారు 4,25,893 మంది ఉన్నట్లు వివరించారు. ఓటర్ల జాబితాల తయారీకి 2026 జనవరి 1వ తేదీని అర్హత తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లాలోని 619 గ్రామ పంచాయతీలకు సుమారు 5,930 పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు వెల్లడించారు. న్యాయస్థానం ఆదేశాల కారణంగా గతంలో ఎన్నికలు జరగని సి.గోపులాపురం, నూకినేనిపల్లి, టి.సుందుపల్లి, ఏడిగపల్లి గ్రామ పంచాయతీలకు కూడా ఓటర్ల జాబితాలను సిద్ధం చేసినట్లు తెలిపారు.

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు ఏర్పాట్లు...

ఎంపీటీసీ స్థానాల విభజనను ఆగస్టు 22న పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలతో పాటు జిల్లా పరిషత్‌కు సంబంధించిన తుది ఫొటో ఓటర్ల జాబితాలను సెప్టెంబర్ 14న ప్రచురించినట్లు వివరించారు. పోలింగ్ కేంద్రాలపై క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం పటాలతో కూడిన తుది జాబితాను సెప్టెంబర్ 19న విడుదల చేసినట్లు తెలిపారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలు, మండల పరిషత్ అధ్యక్ష పదవులకు రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేసి అక్టోబర్ 13న గెజిట్‌లో ప్రచురించినట్లు వెల్లడించారు. పాత పాలకవర్గాల పదవీకాలం ముగియడంతో సెప్టెంబర్ 24న అన్ని మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. ఎన్నికలకు అవసరమైన పత్రాలు, కవర్లను అక్టోబర్ 11న అన్ని మండలాలకు పంపిణీ చేసినట్లు వివరించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు..!




మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష...

మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల ఎన్నికల నిర్వహణకు సంబంధించి మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలో చేపట్టిన ఏర్పాట్లను వివరించారు. ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాలు, సిబ్బంది నియామకం తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఓటర్ల జాబితాల తయారీ, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది నియామకం, శిక్షణ, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా, గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పత్రాల ముద్రణ వంటి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ సమయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సమయాన్ని తప్పనిసరిగా పాటించాలని, అధికారులు నిబంధనల ప్రకారం వ్యవహరించాలని తెలిపారు.

పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు...

ఒక్కో పోలింగ్ కేంద్రంలో గరిష్ఠంగా 1,000 మంది ఓటర్లకు అవకాశం కల్పించాలని, కనీసం 20 చదరపు మీటర్ల విస్తీర్ణం ఉన్న భవనాలను ఎంపిక చేయాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ కేంద్రాలు కింది అంతస్తులోనే ఉండాలని, ఓటర్లు రెండు కిలోమీటర్లకు మించి ప్రయాణించాల్సిన పరిస్థితి రాకుండా చూడాలని తెలిపారు. పాఠశాలలు, వార్డు కార్యాలయాలు, సామాజిక భవనాలకు ప్రాధాన్యం ఇవ్వాలని, పోలీస్ స్టేషన్లు, ఆసుపత్రులు, ప్రార్థనా స్థలాల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయరాదని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, నీడ, మరుగుదొడ్లు, విద్యుత్ దీపాలు, ర్యాంపులు, చక్రాల కుర్చీలు వంటి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. బలహీన వర్గాల ఓటర్లు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.

ప్రజాప్రతినిధులతో సమన్వయం ముఖ్యం..

మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలుతో పాటు.. ఎన్నికల నిర్వహణలో రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులతో సమన్వయం అత్యంత ముఖ్యమని కలెక్టర్ తెలిపారు. చట్టం, ఎన్నికల నిబంధనల ప్రకారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో అవసరమైన సమావేశాలు నిర్వహించి, వాటి వివరాలను, చర్చించిన అంశాలను, నిర్ణయాలను తప్పనిసరిగా సమావేశపు మినిట్స్ రూపంలో నమోదు చేయాలని ఆదేశించారు. పోలింగ్ నిర్వహణ, ఎన్నికల ప్రణాళిక, సమస్యాత్మక లేదా అత్యంత సున్నితమైన పోలింగ్ కేంద్రాలు, ప్రాంతాలపై రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులు వ్యక్తం చేసే అభిప్రాయాలు, అభ్యంతరాలను నమోదు చేసి, వాటిని సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. వాస్తవ పరిస్థితులు, నిబంధనలు, అందుబాటులో ఉన్న ఆధారాల ఆధారంగా స్వతంత్రంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవడం అధికారుల బాధ్యత అన్నారు.

ఎన్నికల భద్రతపై జిల్లా ఎస్పీ సమీక్ష...

ఎన్నికల సమయంలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ పోలీసు అధికారులను ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలు, పోలింగ్ కేంద్రాలను ముందుగానే గుర్తించి తగిన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. గత ఎన్నికల్లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్న, తిరిగి పోలింగ్ నిర్వహించాల్సి వచ్చిన కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. సంబంధిత డీఎస్పీలు తమ పరిధిలో చేపట్టనున్న భద్రతా ఏర్పాట్లను వివరించారు. అవసరమైన చోట అదనపు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు సమస్యాత్మక ప్రాంతాల్లో నిరంతర నిఘా ఉంచాలని ఎస్పీ సూచించారు. ఎన్నికల విధుల్లో ఉన్న పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి, ఇతర శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

ఎన్నికల సామగ్రి, సిబ్బంది నియామకం...

ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ పెట్టెల లభ్యతపై రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమాచారం అందించామని, అదనపు పెట్టెల కోసం ప్రతిపాదనలు పంపామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులు, ఇతర సిబ్బంది నియామకానికి కూడా ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు. రూట్ అధికారులు, ఎగిరే తనిఖీ బృందాలు, స్థిర నిఘా బృందాలు, వీడియో నిఘా బృందాల నియామకానికి చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఎన్నికలకు అవసరమైన వాహనాలు, బస్సుల సమీకరణ, భద్రత కలిగిన గదులు, ఓట్ల లెక్కింపు కేంద్రాల గుర్తింపు వంటి ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. మేయర్, చైర్‌పర్సన్, వార్డు సభ్యులు, ఎంపీటీసీ సభ్యుల ఎన్నికలకు సంబంధించిన బ్యాలెట్ పత్రాల ముద్రణ, భద్రపరిచే ప్రక్రియను నిబంధనల ప్రకారం చేపట్టాలని తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ సూచించారు.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT #1/704, PARK STREET, NEAR OLD BUSTAND, JAMMALAMADUGU-516434,YSR KADAPA DIST, A.P
PRINTED AT VSAR PRINTERS, YSR KADAPA DIST, 516004. RNI NO : APTEL/25/A0108. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com